RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 43 శుక్రవారం 19 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# రేవంత్ రెడ్డితో బ్రిటన్ హైకమిషనర్ భేటీ

- తెలంగాణ విద్యార్థులకు యూకే స్కాలర్‌షిప్స్‌కు అంగీకారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ భేటీ
- తెలంగాణ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్స్‌కు బ్రిటన్ అంగీకారం
- రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సుముఖత
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానం
- వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బ్రిటీష్ హైకమిషనర్



తెలంగాణ విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యూకే ప్రభుత్వం అందించే 'చెవెనింగ్ స్కాలర్‌షిప్స్'ను రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడానికి బ్రిటన్ అంగీకారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఈ హామీ ఇచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. కో-ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్స్‌లను అందించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్య, అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం ముసాయిదాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలోని - మిగతా 2 లో

## అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటున్నారు



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ

యూరియా సరఫరా బాధ్యత కేంద్రానిదేనని స్పష్టీకరణ

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది గత ప్రభుత్వమేనని విమర్శ

తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై బురద చల్లుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యల విషయంలో కేంద్రం బాధ్యతను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని ఆమె హితవు పలికారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. యూరియా సరఫరా అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ బాధ్యత పూర్తిగా కేంద్ర - మిగతా 2 లో

## కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసి రైతులకు రూ. 2 కోట్ల విరాళం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గొప్ప మనసు

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భారీ విరాళం

రైతుల కోసం సీఎంకు రూ. 2 కోట్ల చెక్ అందజేత

కుమారుడి వివాహ రిసెప్షన్‌ను రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

ఆ డబ్బుతో లక్ష మంది రైతులకు ఉచిత యూరియా పంపిణీకి విజ్ఞప్తి

ఎమ్మెల్యేను, ఆయన కుటుంబాన్ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

ఓ ప్రజా ప్రతినిధి తలచుకుంటే తన కుమార్తె/ కుమారుడు పెళ్లిని ఎంతో వైభవంగా జరిపించొచ్చు. ఆకాశమంత పందిరి వేసి, ఊరందరినీ పెళ్లికి ఆహ్వానించవచ్చు. రకరకాల పిండి వంటలు వండి వడ్డించవచ్చు. కానీ ఇక్కడ అలాంటి హంగూ ఆర్భాటాలు ఏమీ లేకుండా ఈ ఎమ్మెల్యే చాలా సింపుల్‌గా తన కుమారుడి వివాహం జరిపించారు. మానవతాకోణంలో ఆలోచించి, రైతులకు లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకుని ఆచరణలో పెట్టారు. వివరాల్లోకి వెళితే, - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం


చెరువులుగా మారిన రహదారులు

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీవర్షం

చెరువులను తలపిస్తున్న రహదారులు

లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి చేరిన వరదనీరు

రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్




## ట్రంప్ 12 అడుగుల బంగారు విగ్రహం




యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల

ట్రంప్ బంగారు విగ్రహం

చేతిలో బిట్‌కాయిన్‌తో విగ్రహం రూపకల్పన

కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం మేర

తగ్గించిన అమెరికా ఫెడ్

క్రిప్టోకరెన్సీపై చర్చను ప్రోత్సహించేందుకే

విగ్రహం ఏర్పాటు అన్న నిర్వాహకులు

ఫెడ్ నిర్ణయంపై ట్రంప్ స్పందన

కోసం సర్వత్రా ఆసక్తి

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ భద్రతా ఏర్పాట్లు



సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 2 వరకు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

భద్రతా విధుల్లో మొత్తం 4,000 మంది పోలీసుల మోహరింపు

గరుడ సేవ రోజు ఘాట్ రోడ్లపై ద్విచక్ర వాహనాల రాకపోకలు బంద్

4,000 సీసీ కెమెరాలతో తిరుమల, తిరుపతిలో నిరంతర నిఘా

విధుల్లో 1,500 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, ఆక్టోపస్ బృందాలు

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఐదు భారీ పార్కింగ్ ప్రదేశాలు

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుపతి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ఠమైన - మిగతా 2 లో

## ఆధారాలతో 'ఓట్ల దొంగతనం' గుట్టురట్టు చేసిన రాహుల్

- బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు
- ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత
- కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం
- ఇది ఆరంభం మాత్రమే, త్వరలో 'హైడ్రోజన్ బాంబ్' పేలుస్తానని వెల్లడి
- ఓట్ల దొంగలను ఎన్నికల సంఘం రక్షిస్తోంది
- ఉద్దేశపూర్వకంగానే లక్షలమంది ఓట్లు తొలగిస్తున్నారని రాహుల్ విమర్శ




ఓట్లు తొలగించేందుకు కొందరు వ్యక్తులు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల దొంగలను ఎన్నికల సంఘం రక్షిస్తోందని విమర్శలు గుప్పించారు. ఉద్దేశపూర్వకంగానే లక్షల మంది ఓట్లు తొలగిస్తున్నారని, చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగించారని తెలిపారు. ఇవన్నీ ఆరోపణలు కాదని, పక్కా ఆధారాలతోనే చెబుతున్నానని స్పష్టం చేశారు. కర్ణాటక అలంద్‌లో గోదాబాయి అనే మహిళ పేరుతో ఫేక్ లాగిన్ సృష్టించారన్న రాహుల్. - మిగతా 2 లో

## ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన నాగబాబు



ఎమ్మెల్సీగా తొలిసారి మండలి సమావేశాలకు


తమ్ముడిని మర్యాదపూర్వకంగా కలిసిన అన్న

పలు అంశాలపై నాగబాబుకు పవన్ దిశానిర్దేశం

జనసేన కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబు

నేటి నుంచే ఏపీ శాసనసభ, మండలి సమావేశాలు

జనసేన నేత, నూతన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఉప ముఖ్యమంత్రి, తన సోదరుడు పవన్ కల్యాణ్ ను కలిశారు. శాసనమండలి సభ్యుడిగా తొలిసారి సమావేశాలకు హాజరయ్యే ముందు ఆయన పవన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సమావేశాలు నేటి నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యల ప్రస్తావన వంటి పలు అంశాలపై - మిగతా 2 లో



## పెరమన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ఆర్థికసాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

నెల్లూరు పెరమన రోడ్డు ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం

ఏడుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం


ప్రమాద వివరాలను సీఎంకు తెలియజేసిన మంత్రి నారాయణ

బాధితులకు అండగా ఉంటామని ప్రభుత్వ హామీ

నెల్లూరు జిల్లా పెరమన వద్ద టిప్పర్, కారు ఢీకొని ఏడుగురు దుర్మరణం చెందిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. టిప్పర్ లారీ, కారు ఢీకొన్న తీరును, ప్రమాద తీవ్రతను ఆయన సీఎంకు వివరించారు. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను అన్ని - మిగతా 2 లో

## జీఎస్టీ 2.0 సంస్కరణలపై దేశంలోనే తొలి తీర్మానం చేసిన ఏపీ శాసనసభ

- ప్రజలకు ఇది పండుగ బోనస్
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్ అని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ముందుగానే వచ్చిన దసరా, దీపావళి బోనస్ అని వ్యాఖ్య
- 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను శ్లాబులోకి వస్తాయని వెల్లడి
- నిర్మాణ రంగం, వ్యవసాయం, ఆరోగ్య బీమా రంగాలకు భారీ ఊరట
- సంస్కరణల ప్రయోజనాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి ప్రభుత్వం యోచన



వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన సంస్కరణలను స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురువారం కీలక తీర్మానం చేసింది. 'జీఎస్టీ 2.0' సంస్కరణలకు మద్దతుగా తీర్మానం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలుస్తాయని అభివర్ణించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు దసరా, దీపావళి పండుగలను ముందుగానే తీసుకువచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో దేశంలో పన్నుల వ్యవస్థ అత్యంత సంక్లిష్టంగా ఉండేదని గుర్తుచేశారు. సీఎస్టీ, వ్యాట్ వంటి 17 రకాల పన్నులు, 13 రకాల సెస్సులు, సర్ ఛార్జీలతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని అన్నారు. 'ఒక దేశం - ఒకే పన్ను' అనే నినాదంతో ప్రధాని మోదీ తెచ్చిన జీఎస్టీ, ఇప్పుడు రెండు శ్లాబులతో మరింత సరళతరంగా మారిందని ప్రశంసించారు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగితేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు - మిగతా 2 లో

# సంపాదకీయం

## విద్యపై ఉపన్యాసాలు కాదు, కార్యాచరణ కావాలి!



విద్య కోసం ఏటా రూ.40వేల కోట్లు (బడ్జెట్‌లో 13 శాతం) ఖర్చు చేస్తున్నామనీ, కార్పొరేట్ కంటే నాణ్యమైన విద్యను అందిస్తామనీ, పేదలు చదువుకున్నప్పుడే రాష్ట్రం తలరాత మారుతుందనీ పెద్ద పెద్ద మాటలతో టీచర్స్ డే రోజు విద్యాశాఖ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ఆశాజనకంగా అనిపించినప్పటికీ, రాష్ట్రంలోని పాఠశాలల వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారంతో, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అరకొర వసతులతో, మారుమూల ప్రాంతాల్లో టీచర్ల కొరతతో అత్యధిక శాతం తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుపై నీడలు వాలుతున్నాయి. ప్రభుత్వం నుంచి అందుతున్న నాసిరకం విద్యతో తెలంగాణ బిడ్డలు ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధిబాట నుంచి వెలివేయబడుతారు. ఈ బిడ్డలంతా పేద అణగారిన వర్గాలకు చెందిన బిడ్డలని గుర్తించాలి. నిజాయితీతో కూడిన విద్యా కార్యాచరణ చేపట్టకపోతే ఈ బిడ్డలను సామాజిక న్యాయానికి దూరం చేసినవారమవుతాం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి విద్య ఒక ప్రధాన ఎజెండాగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఆధిపత్యం నుంచి తప్పిస్తామని హామీలు గుప్పించారు. కానీ పరిస్థితి విరుద్ధంగా మారింది. నేడు ప్రభుత్వ విద్య అంపశయ్యపై ఉన్నది. ప్రైవేటు విద్యా సంస్థలు మరింత బలపడ్డాయి. 2014%-%15లో ప్రభుత్వ పాఠశాలల్లో 28.4 లక్షల విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 23.3 లక్షలకు పడిపోయారు. మరోవైపు ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన పిల్లల సంఖ్య 29 లక్షల నుంచి 36.8 లక్షలకు పెరిగింది. తల్లిదండ్రులు నాణ్యత కోసం ప్రభుత్వాన్ని వదిలి ప్రైవేట్ వైపు వెళ్ళడం గమనార్హం. 2024%-%25 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో చేరిన 6,62,134 మంది విద్యార్థుల్లో%-% ప్రైవేటు విద్యా సంస్థల్లో చేరినవారు 4,79,402 మంది (72శాతం) కాగా, ప్రభుత్వ బడులలో చేరినవారు కేవలం 1,76,038 విద్యార్థులు (28శాతం) మాత్రమే! ఏటేటా ప్రభుత్వ బడులలో పిల్లల నమోదు తగ్గుతూనే వస్తున్నది.కేంద్రం నిర్వహించిన 80వ జాతీయ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో విద్య కోసం కుటుంబాలు చేసే వ్యయం ఎంతో వెల్లడైనది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు విద్యా సంస్థలలో ఒక్కో విద్యార్థి కోసం సంవత్సరానికి రూ.35వేలు ఖర్చు చేస్తుండగా, పట్టణ ప్రాంతాలలో దాదాపు రూ.41 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, హన్మకొండ జిల్లాలలో మొత్తం కలిపి 25 లక్షల మంది విద్యార్థులు నమోదు కాగా వారిలో దాదాపు 20 లక్షల మంది అంటే 80 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఖరీదైన విద్యను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి చెందిన అమెరికా యూరప్‌లలో ఏ దేశంలోనూ ఇలాంటి పరిస్థితి లేదు. ఇది విద్యా హక్కుపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలు కూడా దారుణంగా ఉన్నాయి. ఈ మధ్య విడుదల చేసిన యుడైస్ 2024%-%25 ప్రకారం సైన్స్ లాబ్స్ ఉన్న పాఠశాలలు కేవలం 63 శాతం మాత్రమే. కంప్యూటర్లు 21 శాతం పాఠశాలలకే పరిమితం. స్మార్ట్ క్లాస్ రూమ్స్ 29 శాతం, లాప్‌టాప్‌లు 3శాతం పాఠశాలల్లోనే ఉన్నాయి. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. కొన్ని భవనాలు శిథిలమయ్యాయి. కొన్ని చోట్ల టాయిలెట్లు లేక విద్యార్థినుల అవస్థలు చెప్పజాలనివి. మధ్యాహ్న భోజనం వంట చేసే సంఘాలకు మెస్ బిల్లులు సరైన సమయంలో అందడం లేదు. గురుకులాల మెస్ బిల్లుల కో?సం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆర్థిక భారంతో సగంలోనే అనేక పనులు మధ్యలో ఆపేసిన విషయం తెలిసిందే. అత్యంత ఆందోళన కలిగించే అంశం అభ్యాస ఫలితాలు. 2024లో నిర్వహించిన పరఖ్ సర్వేలో తెలంగాణ విద్యార్థుల ప్రతిభ జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. మూడో తరగతిలో సగం మంది పిల్లలు కథ చదవలేకపోతున్నారు, ప్రాథమిక గణితం చేయలేకపోతున్నారు. ఆరవ తరగతిలో యూనిట్ల మార్పిడి, అత్యవసర పరిస్థితుల్లో స్పందన వంటి కనీస నైపుణ్యాల్లో కూడా బలహీనత కనిపిస్తోంది. తొమ్మిదో తరగతిలో శాతం లెక్కలు చేయగలిగినవారు కేవలం 25శాతం మాత్రమే. ఇది కేవలం పనితీరు లోపం కాదు, వ్యూహ రచన లోపం. భవిష్యత్తు తరాలను అజ్ఞానంలోకి నెట్టే కుట్ర%-% అనే అపవాదు మూట కట్టుకోకుండా ప్రభుత్వం తక్షణ కార్యాచరణకు దిగాలి. పలు రంగాల నిపుణులతో చర్చలు చేసి రూపొందించిన విద్యా కమిషన్ నివేదికల అమలుపై చర్చ జరగాలి. కమిటీల మీద కమిటీలతో కాలయాపన చేస్తే ప్రభుత్వ నిధులు వృథా తప్ప ఫలితం ఉండదు. ఈ పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వడం తక్షణ కర్తవ్యం. అధిక విద్యార్థులు ఉన్న పాఠశాలలను మౌలిక వసతులు, లైబ్రరీలు, ల్యాబ్స్, డిజిటల్ సదుపాయాలతో బలోపేతం చేయాలి. పాఠశాలల్లో చట్టపరంగా ఉన్న తల్లిదండ్రుల పాత్రను వెంటనే పునరుద్ధరించాలి. పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలను పునఃవ్యవస్థీకరించాలి. వెంటనే విద్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, మూడు నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రత్యేక అభ్యాస కార్యక్రమాలు చేపట్టాలి. రాష్ట్ర బడ్జెట్‌లో విద్య ఖర్చును కనీసం 20శాతానికి పెంచాలి. ప్రైవేట్ పాఠశాలలను నియంత్రించి, ఫీజుల్లో పారదర్శకతను తేవాలి. యూపీఏ ప్రభుత్వ హయాంలో వచ్చిన విద్యా హక్కు చట్టం అమలుకు చట్టబద్ధ బాధ్యత వహించాలి. తెలంగాణలో ఇప్పుడు ప్రభుత్వ పెద్దలకు నిజాలను నిక్కచ్చిగా చెప్పే అధికార యంత్రాంగం కావాలి. వారి నుంచి వాస్తవ పరిస్థితులను విని అర్థం చేసుకునే నాయకత్వం కావాలి. ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలం వృథా చేయకుండా, ధైర్యంగా నిజాలను ఒప్పుకుని నిర్ణయాలు తీసుకుని, విద్యను నిజమైన ప్రజా హక్కుగా అమలుచేయాలి.

## జీఎస్టీ 2.0 సంస్కరణలపై దేశంలోనే తొలి తీర్మానం చేసిన ఏపీ శాసనసభ

**మొదటిపేజీ తరువాయి** – సమర్థవంతంగా అమలు చేయగలమని, సంపద సృష్టించని వారికి సంక్షేమం చేసే అధికారం లేదని స్పష్టం చేశారు.నూతన సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి సభకు వివరంగా తెలిపారు. దాదాపు 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలపై భారం గణనీయంగా తగ్గుతుందని అన్నారు. సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూలు, నెయ్యి వంటి నిత్యావసరాలు చౌకగా లభిస్తాయని చెప్పారు. అదేవిధంగా ఏసీలు, ఫ్రిజ్‌ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గుముఖం పడతాయని తెలిపారు. నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్, స్టీల్ వంటి వస్తువులు 5 శాతం శ్లాబులోకి రావడం వల్ల ఇళ్ల నిర్మాణం పుంజుకుంటుందని, సామాన్యుడి సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నా శాతానికి తగ్గించడం చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఏపీకి ఏటా రూ.750 కోట్ల వరకు ఆదా అవుతుందని వివరించారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే అగ్రిటెక్ యంత్రాలపై పన్ను తగ్గించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు, జీఎస్టీ వసూళ్లు రూ.22 లక్షల కోట్లకు పెరిగాయని గుర్తుచేశారు. ఈ ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ, చిట్టచివరి వ్యక్తికీ చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన నాగబాబు

**మొదటిపేజీ తరువాయి** – నాగబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.రాష్ట్రంలో ఇటీవల ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి ఒక స్థానం దక్కింది. ఆ స్థానానికి పార్టీ తరఫున నాగబాబు పేరును ఖరారు చేయడంతో, ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారి మండలి సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న నాగబాబు, తన తమ్ముడు, డిప్యూటీ సీఎంను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## పెరమన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

**మొదటిపేజీ తరువాయి** – విధాలా ఆదుకుంటామని భరోసా ఇస్తూ, మృతుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా, మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది. కష్టకాలంలో ఉన్న బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసి రైతులకు రూ. 2 కోట్ల విరాళం



**మొదటిపేజీ తరువాయి** – **కుమారుడి రిసెప్షన్ రద్దు చేసి :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన ఉదారతను చాటుకున్నారు. కుమారుడి రిసెప్షన్? రద్దు చేసి, అక్కడి రైతుల కోసం ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రూ.2 కోట్ల చెక్?ను రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్ ?రెడ్డిని కలిసి ఎమ్మెల్యే ఆ చెక్?ను అందజేశారు. ఈ చిన్న ఆలోచన ద్వారా లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు.ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబసభ్యులను సీఎం అభినందించారు.

**అసలు కథ ఇది :** యూరియా కోసం రాష్ట్రంలో రైతులు ఇప్పటికే ఎరువుల దుకాణాల ఎదుట రైలు బండి మాదిరిగా క్యూలైన్లు కడుతున్న దృశ్యాలు చూస్తూనే ఉన్నాం. రాత్రీపగలు అనే తేడా లేకుండా తమ చెప్పులు, సంచులను క్యూలైన్లలో పెట్టి యూరియా బస్తాల కోసం వేచి చూస్తున్నారు. ఇతర పనులు మానుకుని మరీ పొద్దంతా ఎరువుల దుకాణాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. కొరతను నిరసిస్తూ కొన్నిచోట్ల నిరసనలు కొనసాగుతుండగా, మరికొన్ని చోట్ల పోలీసుల బందోబస్తు మధ్య బస్తాల పంపిణీ కొనసాగుతోంది. ఇంత చేసినా అన్నదాతలకు సరిపడా ఎరువు బస్తాలు మాత్రం ఇంకా అందడం లేదు.ప్రజాప్రతినిధులు, పలుకుబడి ఉన్నవాళ్లు ఫోన్లు చేసినా సరే ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. తాజాగా మిర్యాలగూడ ఎమ్మెల్యే తన నియోజకవర్గ ప్రయోజనాల కోసం రూ.2 కోట్ల చెక్? ఇచ్చి, ప్రభుత్వానికి తనవంతు సహకారం అందించారు. ఈ ఎమ్మెల్యేను ఆదర్శంగా తీసుకొని, మరింత మంది ప్రజాప్రతినిధులు ముందుకు వస్తారేమో చూడాలి. ఏదేమైనా తన కుమారుడి వివాహాన్ని గ్రాండ్?గా చేయకుండా, ఇలా రైతుల కోసం ఆలోచించిన ఈ ఎమ్మెల్యే ఆలోచనకు సెల్యూట్? చేయాల్సిందే!

## ఆధారాలతో 'ఓట్ల దొంగతనం' గుట్టురట్టు చేసిన రాహుల్




**మొదటిపేజీ తరువాయి** – ఆమె మాట్లాడిన వీడియోను ప్రదర్శించారు."ఉద్దేశపూర్వకంగానే లక్షల మంది ఓట్లు తొలగిస్తున్నారు. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగించారు. ఓట్ల తొలగింపుపై మా వద్ద ఆధారాలు ఉన్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వేలమంది ఓట్లు తొలగించారు. అధికారులకు తెలియకుండా ఓట్లు ఎలా పోతాయి? ఓట్లు తొలగించేందుకు కొందరు వ్యక్తులు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు. ఓట్లు తొలగించాలంటూ వారికి తెలియకుండానే దరఖాస్తు చేస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను కావాలనే తొలగిస్తున్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్నచోట్ల మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ వివిధ రాష్ట్రాల నుంచి కొనసాగుతోంది."కర్ణాటకలో ఓట్ల తొలగింపుపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన %జ.×.ణ% ఎక్కణ్నుంచి దరఖాస్తు చేశారో ఐపీ నెంబర్లు ఇవ్వాలని ఈసీని కోరినా ఇవ్వలేదన్నారు. 18 నెలల్లో సీఐడీ 18 లేఖలు రాసినా స్పందన లేదన్నారు. కర్ణాటక సీఐడీ అడిగిన వివరాలను వారంలోగా ఇవ్వాలని ఈసీని కోరుతున్నామన్నారు. ఓట్ల చోరులను రక్షిస్తోంది సీఈసీ జ్ఞానేష్‌కుమారేనని ఆరోపించారు. "ఓట్ల దొంగలను ఎన్నికల సంఘం రక్షిస్తోంది. మహారాష్ట్రలోని రజూరా అసెంబ్లీలో నకిలీ ఓట్లను సృష్టించారు. మహారాష్ట్ర రజూరాలో 6,850 నకిలీ ఓట్లను జాబితాలో చేర్చారు. ఓట్ల చోరీ పరిశ్రమ నిర్వాహకులు ఎవరో తేలాలి. ఉన్న ఓట్ల తొలగింపు, నకిలీ ఓట్లను సృష్టి రెండూ జరుగుతున్నాయి. నకిలీ ఓట్లు సృష్టిస్తున్నారనేందుకు ఆధారాలు ఉన్నాయి. ఓట్ల చోరులను రక్షించడం మానుకోవాలని సీఈసీని కోరుతున్నాం." అని రాహుల్ అన్నారు. "కర్ణాటకలో అలంద్ ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. ఈ నియోజకవర్గంలో ఎవరో 6వేల 18 ఓట్లు తొలగించేందుకు ప్రయత్నించారు. 6వేల 18 ఓట్ల తొలగింపును ఒకరు గుర్తించారు. యాదృచ్ఛికంగానే అది జరిగింది. తన బంధువు ఓటు తొలగించారని బూత్ స్థాయి అధికారిణి గుర్తించారు. పక్కింటి వ్యక్తి ఓటు తొలగించారని ఆమె కనిపెట్టింది. ఇదే విషయాన్ని అతడిని ప్రశ్నించగా తాను తొలగించలేదని చెప్పారు. ఓటు ఉన్న వ్యక్తి లేదా అధికారి తొలగించకుండా ఓటు ఎవరు తీసేశారు. ఎవరో ఈ ప్రక్రియను మొత్తం హైజాక్ చేశారు.కాంగ్రెస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఉన్న ఓట్లను తొలగిస్తూ కొత్తగా నకిలీ ఓట్లను ఎలా సృష్టిస్తున్నారో రాహుల్ గాంధీ వివరించారు. మహారాష్ట్రలోని రజూరా అసెంబ్లీ నియోజకవర్గంలో 6,850 నకిలీ ఓట్లను జాబితాలో చేర్చారని అన్నారు. కర్ణాటకలో ఓట్లు తొలగించేందుకు వివిధ రాష్ట్రాల ఫోన్ నెంబర్లు వాడారన్న రాహుల్‌గాంధీ, ఈ నెంబర్లు ఎవరివి? ఎవరు ఆపరేట్ చేశారో తేలాలన్నారు. సూర్యకాంత్ పేరుతో 12 నిమిషాల వ్యవధిలో 14 దరఖాస్తులు వెళ్లాయన్న రాహుల్, ఆయనకు తెలియకుండానే ఓటు తొలగించాలని దరఖాస్తు చేశారని అన్నారు. ఫేక్ లాగిన్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తోనే ఓట్లు తొలగిస్తున్నారని రాహుల్ అన్నారు.

## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం

**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్‌ను వరుణుడు వీడటం లేదు. అకాల వర్షాలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్ నగరాన్ని వరదమయం చేసిన వర్షం కాస్త విరామమిచ్చిందనుకునేలోపు గురువారం సాయంత్రం మళ్లీ మొదలైంది. ఆకాశానికి చిల్లు పడిందా అన్న రీతిగా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, శ్రీనగర్‌కాలనీ, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, యాకుత్?పుర, ఫలక్‌నుమా, బార్కస్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. వరదనీటితో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పంజాగుట్ట మోడల్ హౌస్ ముందు రహదారి చెరువులా మారిపోయింది. మోకాలి లోతు నీరు రావడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమాజిగూడ సర్కిల్‌కు ఎగువ నుంచి భారీగా వర్షపు నీరు వరదలా వస్తోంది. దీంతో ఖైరతాబాద్, సోమాజిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది.

**హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం**

రాత్రి 7 గంటల వరకు వర్షం : రహదారులు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి 7 గంటల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్ నగర్, గాజుల రామారం, జగద్గిరిగుట్ట, బాలానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. విస్తారంగా కురుస్తున్న వానలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో స్కూళ్లు, కళాశాలలు, ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడి అవస్థలు పడుతున్నారు.



**వర్షపాతం వివరాలు**

సికింద్రాబాద్‌లో భారీ వర్షం : సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రైల్వే స్టేషన్, ప్యాట్నీ, ప్యారడైస్, బేగంపేట, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, మారేడుపల్లి, సీతాఫల్‌మండి ప్రాంతాల్లో జల్లులు కురుస్తున్నాయి. మనోహర్ థియేటర్ సమీపంలో రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు, ఆఫీస్ నుంచి వచ్చే వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో రహదారులపై చేరుతున్న వరదనీటితో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల వారు రహదారులపై నీటిని పంపేందుకు ప్రయత్నిస్తున్నారు.

**భారీ వర్షాలతో చెరువులను తలపిస్తున్న రోడ్లు**


అవసరమైతే తప్ప బయటకు రావొద్దు : భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ట్రాఫిక్?, హైడ్రా బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. నిన్నటి నుంచి దంచికొడుతున్న వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలమైంది. ఆఫీసుల నుంచి వాహనదారులు ఒకేసారి కాకుండా విడతల వారీగా రావాలని అధికారులు సూచిస్తున్నారు. వరదనీటితో నాలాలు పొంగిపొర్లుతున్నాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో 3 రోజుల పాటు తేలికనుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల ట్రంప్ బంగారు విగ్రహం



**మొదటిపేజీ తరువాయి** – అమెరికాలో గురువారం రెండు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేలా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించగా, మరోవైపు అదే సమయంలో యూఎస్ క్యాపిటల్ భవనం వెలుపల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్వర్ణ విగ్రహం వెలవడం అందరి దృష్టినీ ఆకర్షించింది. 12 అడుగుల ఎత్తు ఉన్న ఈ విగ్రహంలో ట్రంప్ తన చేతిలో ఒక బిట్‌కాయిన్‌ను పట్టుకుని ఉన్నట్లు రూపొందించారు.ఈ విగ్రహాన్ని క్రిప్టోకరెన్సీ ఇన్వెస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఏబీసీ అనుబంధ సంస్థ డబ్ల్యూజేఎల్ఏ వెల్లడించింది. డిజిటల్ కరెన్సీ భవిష్యత్తు, దేశ ద్రవ్య విధానం, ఆర్థిక మార్కెట్లలో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై విస్తృత చర్చను రేకెత్తించేందుకే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. క్రిప్టోకరెన్సీకి ట్రంప్ బహిరంగంగా మద్దతు పలికినందుకు గౌరవసూచకంగా కూడా దీనిని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విగ్రహం ఏర్పాటుతో ఆ ప్రాంతంలో జనసందోహం నెలకొంది.ఇదే సమయంలో అమెరికా సెంట్రల్ బ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) తగ్గించింది. గతేడాది డిసెంబర్ తర్వాత వడ్డీ రేట్లను తగ్గించడం ఇదే తొలిసారి. ఈ నిర్ణయంతో స్వల్పకాలిక వడ్డీ రేటు 4.3 శాతం నుంచి సుమారు 4.1 శాతానికి దిగివచ్చింది. ఈ ఏడాది మరో రెండుసార్లు, 2026లో ఒకసారి వడ్డీ రేట్ల కోత ఉండే అవకాశం ఉందని ఫెడ్ సంకేతాలు ఇచ్చింది.గతంలో ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై, ఆయన విధానాలపై ట్రంప్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫెడ్ తాజా నిర్ణయంపై ట్రంప్ ఎలా స్పందిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ భద్రతా ఏర్పాట్లు



**మొదటిపేజీ తరువాయి** – భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు వెల్లడించారు. సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న ఈ ఉత్సవాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలను ఆయన మీడియా సమావేశంలో వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈసారి బ్రహ్మోత్సవాల కోసం తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 4,000 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 3,000 మంది తిరుమల కొండపై విధుల్లో ఉండగా, మరో 1,000 మంది తిరుపతి నగరంలో భద్రతను పర్యవేక్షిస్తారని చెప్పారు. పోలీసులతో పాటు టీటీడీకి చెందిన 1,500 మంది విజిలెన్స్ సిబ్బంది కూడా నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తారని టీటీడీ ముఖ్య భద్రతా అధికారి మురళీకృష్ణ తెలిపారు. కేవలం సిబ్బందిని మాత్రమే కాకుండా, ఆధునిక టెక్నాలజీని కూడా భద్రత కోసం వినియోగిస్తున్నామని, తిరుమల, తిరుపతి వ్యాప్తంగా వ్యూహాత్మక ప్రాంతాల్లో మొత్తం 4,000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు.బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన గరుడ సేవ రోజున భక్తుల రద్దీ అసాధారణంగా ఉంటుందని, ఆ రోజు భద్రతా కారణాల దృష్ట్యా తిరుమల ఘాట్ రోడ్లపై ద్విచక్ర వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఎస్పీ ప్రకటించారు. భక్తులు వ్యక్తిగత వాహనాలకు బదులుగా ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడం శ్రేయస్కరమని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో వచ్చేవారి సౌకర్యార్థం తిరుపతి నగరంలో ఐదు ప్రధాన ప్రాంతాల్లో విశాలమైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆక్టోపస్, ఎన్‌డీఆర్ఎఫ్ వంటి ప్రత్యేక బృందాలను కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు.దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. భక్తులు కూడా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## రేవంత్ రెడ్డితో బ్రిటన్ హైకమిషనర్ భేటీ



**మొదటిపేజీ తరువాయి** – ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల నైపుణ్యాలను మెరుగుపరిచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. దీంతోపాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ), ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేదానికి ముందుకు రావాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనలన్నింటికి బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంతో తెలంగాణ-బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు.

## అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటున్నారు



**మొదటిపేజీ తరువాయి** – ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు. అయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ వాస్తవాలను వక్రీకరించి, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపుతోందని ఆమె ఆరోపించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మంత్రి విమర్శించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు త్వరలోనే మరమ్మతులు చేపడతామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీతక్క వివరించారు.ఇక స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆమె కోరారు.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**సెప్టెంబర్ 18 (బాసర) తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా :- బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసరలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్







**వేములవాడ, సెప్టెంబర్ 18 (తెలంగాణ సేన) :** వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు వారి జన్మదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనను పూల మాల వేసి అర్చకులు స్వస్తి వాచనంతో ఘనంగా స్వాగతించారు. శ్రీ ఆది శ్రీనివాస్ గారు ముందుగా బాల రాజేశ్వరుడు, కాల భైరవుడు, పరివార దేవతల దర్శనం చేసుకుని, అనంతరం మహా మండపంలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రాజరాజేశ్వర స్వామివారి వద్ద బిల్వ పూజ, అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అద్దాల మండపంలో ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు మరియు అర్చక సిబ్బంది వారికి వేదోక్త ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆది శ్రీనివాస్ గారికి శేషవస్త్రం సమర్పించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కార్యనిర్వహణాధికారి కి, ఉద్యోగులకు మరియు అర్చకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి తమ నిబద్ధతను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, ఆసుపత్రి పరిశీలించిన కలెక్టర్..!

- జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు చేయాలి

-: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ

- విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణపై దృష్టి

-రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి




**తెలంగాణ సేన న్యూస్ :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం కొండాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, సకల సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలనీ, పరిశుభ్రత నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో జ్వర సర్వేలు, పారిశుద్ధ చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ వంటి అంశాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్, తహసిల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ భారత్ కార్యక్రమం

## హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది సెప్టెంబర్ 18 :** భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో సేవా పక్షం అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున తహసిల్దార్ కార్యాలయం హుజురాబాద్ లో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు.ఐ ఈ సందర్భంగా ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు 2014 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించి,స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలందరికీ భాగస్వాములను చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు అన్నారు.దానికి తగ్గట్టుగా ఆచరణ చేసి చూపించారని,చెత్త సేకరణ యంత్రాలన్నీ అందులో భాగమేనని కొనియాడారు. ప్రజలంతా పరిసర ప్రాంతాలన్నీ స్వచ్ఛతగా ఉంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్,కో కన్వీనర్ తిప్పబత్తిని రాజు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు వడ్లాల చంద్రిక,బిజెపి సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్,యాళ్ల సంజీవరెడ్డి, యదసాని శశిధర్,సబ్బని రమేష్,కొలిపాక వెంకటేష్, మోతె తిరుపతి,దోరి ఐలయ్య, బోరగాల సారయ్య,సబ్బని మాధవి,క్యాష వెంకటేష్,తాళ్ల పెల్లి దేవేంద్ర ,నీలం రవీందర్, తూర్పాటి రాజశేఖర్,పర్థం రాము తదితరులు పాల్గొన్నారు.

# పత్తి క్వింటాలకు 10075 ధరనిర్ణయించి అమలు చేయాలి

## పాయం చిన్న చంద్రన్న



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన సెప్టెంబర్ 18 :** కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయంలో పత్తి కింటాలుకు పదివేల 75 నిర్ణయించి అమలు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 16 నుండి 23 వరకు మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రచారంలో భాగంగా నేడు మహబూబాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని నేడు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికా ఇంగ్లాండ్ దేశాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల పత్తి దిగుమతి పై 11% సుఖాన్ని రద్దు చేశారని ఇది భారత పత్తి రైతులకు ఉరితాడుల మారుతుందని అన్నారు. ఇప్పటికే పత్తి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే విదేశాల నుండి ప్రతి దిగుమతులు పెరిగితే దేశ%శీ%లోని పత్తి రైతాంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేస్తున్న గర్జనలు సింహం ముందు పిల్లికూతల్లా మారాయని ఆయన అన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన మద్దతు ధరను అన్ని పంటలకు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పంటలన్నింటికీ ఫసల్ బీమా యోజన వర్తింపజేయాలని బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని చంద్రన్న డిమాండ్ చేశారు. పై డిమాండ్ల పరిష్కారానికి 16 నుండి 23 వరకు జరుగు దశల వారి పోరాటాలలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవులకట్టయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల యాకయ్య గద్దల వెంకటయ్య, బూర్గుల మోష దొడ్డ కేశవులు తదితరులు ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నూతన జిల్లా యూత్, దుగ్గొండి మండల కమిటీల నియామకం



## రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాలులో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ కదారి సురేష్ యాదవ్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు హాజరై నూతన జిల్లా యువజన మరియు దుగ్గొండి మండల కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా కదారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శిగా కానుగుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షునిగా పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షులుగా చొప్పరి భాస్కర్ ముదిరాజ్, కొత్తపల్లి శివ, కార్యదర్శిగా మోకిడే శ్రీకాంత్, దుగ్గొండి మండల యూత్ కమిటీ అధ్యక్షునిగా బోళ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బండారి ఉదయ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగం శివాజీ, మోకిడే దేవరాజు, ల్యాగల ప్రవీణ్ సింగరబోయిన నవీన్, ఇజ్జగిరి నరేష్, యార నర్సింహా, పెంతల రమేష్, పొన్నం రాజు లు పాల్గొన్నారు.

# కోలూర్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ..



**తానూర్,సెప్టెంబర్ 18(తెలంగాణ సేన న్యూస్):** మండలంలోని కోలూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు, గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బోడ్కే మాధవరావు మరియు సోపర్వార్ సాయినాథ్ తమ సొంత నిధులతో ఈ యూనిఫామ్‌లను ఉచితంగా అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులలో పేద, ధనిక అనే భావనలు తొలగించి, అందరూ సమానమని చాటిచెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు, ఇలాంటి చర్యలు విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ పెట్టేందుకు ప్రోత్సహిస్తాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అర్షద్, నాయకులు షేక్ అల్తాఫ్, గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

# ఎడ్ బిడ్ గ్రామ పాలనాధికారిగా విజయ్ సాగర్



**ముధోల్,18సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్ ) :** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామపాలనాధికారిగా విజయ్ సాగర్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. దీంతో బాధ్యతలు స్వీకరించిన విజయ్ సాగర్ కు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నల్లోల్ల పోతారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ శివరెడ్డి, గ్రామ రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ అకౌంట్స్ నిర్వహణ, సర్టిఫికేట్ల జారీ ప్రక్రియలో విచరించడం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పరిశీలన,ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నీటి వనరుల కబ్జాలు కాకుండా జాగ్రత్త వహించడంతో పాటు తదితర అంశాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలను లబ్ధి దారులకు చేరవేసేందుకు ఎలాంటి అవకతవకలు లేకుండా చూస్తానన్నారు.ఈ కార్యక్రమం లో కారోబారీ సాయరెడ్డి, రైతులు సాయినాథ్, కమిం డ్ల నారాయణ, సుంక లింగన్న, గొల్ల మల్లయ్య, గొల్లమహేంద ర్, ప్రతాప్ సింగ్, పండరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఎం హాస్పిటల్ లో రక్తదాన శిబిరం విజయవంతం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి లోని ఆర్ వి ఎం హాస్పిటల్ లో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యాకయ్య మాట్లా డుతూ చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాన శిబిరం విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గోపి కృష్ణ,రవీందర్, దేవర కొండ శ్రీనివాస్ రావు,ఈటెల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రాజ్యాధికారం కోసం పోరాటం



**నర్సంపేట తెలంగాణ సేన :** దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో నర్సంపేట ఎన్టీఆర్ నగర్ 111 ప్రభుత్వ భూమి గురించి నర్సంపేట ఆర్డిఓ ఆఫీసు ఏవో కి మెమరండం ఇవ్వడం జరిగింది నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ భూమి నీ 2020 నా డు సర్వేనెంబర్ 111/14/111/14/2 ను గుర్రపు రమాదేవి బైరుభవాని వారి పేరెంట్స్ కలిసి వరంగల్ వారితో రియల్ ఎస్టేట్ చేస్తూ భూమిని సదను చేసినారు అప్పుడు ఎమ్మార్వో ఇది ప్రభుత్వ భూమి కొనుగోలు అమ్మకాలు నిషేధమని ఆ భూమిలో బోడు పెట్టినారు అయినా రియల్ ఎస్టేట్ చేసేవారు ఆ బోర్డును పీకి వేసి రియల్ ఎస్టేట్ చేస్తుంటే మా డిబిఆర్పి సంఘము నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని దళితులము సుమారు 500 మందిని గుడిసెలు వేసినాము కొన్ని రోజుల తర్వాత గుర్రపురమాదేవి బైరు భవాని మమ్ములను కులం పేరుతో దూషించి మా గుడిసెలను గుడిసెలో ఉన్న సామాగ్రిని జెసిబి లతో ధ్వంసం చేసి మా 12 మంది దళితుల మీద పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినారు మరి మేము బైరుభవానికి గుర్రపు రమాదేవికి అక్కడ స్థలము ఉన్నద అని ఎమ్మార్వో ని కోరగా సమాధానం ఇవ్వలేదు మేము 111/14/1o111/14/2 ఈ సర్వే నంబర్ల మీద ఖాళీలు తీయగా భైరవుని మల్లయ్య పేరుమీద ఒక ఎకరం 3 గుంటల భూమి ఉన్నది కానీ గుర్రపు రమాదేవి బైరిభవనులు సుమారు అక్కడ 3 ఎకరములస్థలాన్ని కాస్తు చేసుకుంటూ తప్పుడు సర్వేలతో మాపై కేసు పెట్టినారు ఈ విషయాన్ని వారిని పిలిచి సర్వే చేయమని మేము మా సంఘమును పలుమార్లు ఎమ్మార్వో కు ఆర్డీవోకు మెమోరండం పెట్టినాము అయినా వారు దాన్ని పెడచెవునా పెట్టినారు కావున నేటికైనా గుర్రపు రమాదేవిని బైరిభవాన్ని పిలిచి వారి కాడ ఎలాంటి కాగితాలు ఉన్నాయో చూపించమని లేని పక్షాన ఆ భూమిని సర్వే చేసి ఐదు సంవత్సరాల నుంచి అక్కడే ఉన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద దళితులకు పట్టాలు ఇవ్వాలని ఈరోజు ఏవో వినతి పత్రము జరిగింది. ఈ కార్యక్రమములో నర్సంపేట డిబిఆర్పి నాయకులు కోడెపాక మొగిలి డిబిఆర్పి తెలంగాణ మహిళా కన్వీనర్ ఎండి రజియా అల్లం రాజక్క విజయ బీసీ వెల్ఫేర్ స్టేట్ సెక్రటరీ ఎలిగేటి భాస్కర తోట విజయ బాదావత్ సక్ర నాగవతులత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం




**బైంసా:సెప్టెంబర్ 18తెలంగాణ సేన న్యూస్.** ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత గా విధులు నిర్వహిస్తున్న మురళి అనే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయుడి గా నిర్మల్ జిల్లా కలెక్టర్, అభిలాష్ బిస్తా, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా బైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ గ్రూప్ గురువారం ఘనంగా సన్మానించింది, ఉత్తమ అవార్డు స్వీకరించడం కాలానికి గర్వకారమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు, ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు, ముధోల్ మండల కేంద్రంలోని రవీంద్ర పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న మురళి మన కాలానికి గర్వకారమైన వ్యక్తిగా మాజీ కౌన్సిలర్ చందులాల్ అభివర్ణించారు, ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోహన్, ఆరే మరాఠా సంఘం ప్రతినిధి అవధూత్ పటేల్, మున్నూరు కాపు సంఘం నాయకులు రాములు, రజక సంఘం నాయకులు భూమన్న తదితరులు పాల్గొన్నారు,

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పితృ పక్షాల సందర్భంగా వచ్చే అమావాస్య వరకు ప్రతి రోజూ ఆర్యవైశ్య నాయకుల సహకారంతో అన్నదానం అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు ఆర్యవైశ్య నాయకులు దొంతుల సత్యనారాయణ, దుబకుంట లక్ష్మణ్ సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ,కైలాస ప్రశాంత్, కాశీనాథ్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 19 - 09 - 2025

## పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపు.. ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




ఈ నెల 25న విడుదల కానున్న పవన్ కల్యాణ్ ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.వెయ్యిగా నిర్ణయించింది. అలాగే టికెట్ల ధరలను మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 వరకు పెంచుకునేందుకు అవకాశమిచ్చింది. హరిహరవీరమల్లు డిసప్పాయింట్ తర్వాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఆశలన్నీ ఓజీ చిత్రంపైనే ఉన్నాయి. సుజిత్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఈ సినిమాలో పవన్ కల్యాణ్ లుక్, క్యారెక్టరైజేషన్ అభిమానులకు ఎంతగానో నచ్చాయి. దీంతో ఈ సినిమా కచ్చితంగా బాక్సాఫీస్‌ను బద్దలకొడుతుందని పక్కాగా చెబుతున్నారు. అందుకే ఈ నెల 25నవిడుదల అవుతున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఓజీ సినిమా టికెట్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు ఏపీ ప్రభుత్వం బెనిఫిట్ షోకు అనుమతినిచ్చింది. అలాగే కొన్ని రోజుల పాటు టికెట్ ధరలను పెంచుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు బుధవారం నాడు హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ మెమో జారీ చేశారు. ఈ జీవో ప్రకారం.. ఈ నెల 25న తెల్లవారుజామున ఒంటిగంటకు ప్రదర్శించే బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.వెయ్యిగా నిర్ణయించింది. సినిమా విడుదల రోజు నుంచి అక్టోబర్ 4 వరకు అంటే పది రోజుల పాటు టికెట్ ధరలను సింగిల్ స్క్రీన్‌లో రూ.125 (జీఎస్టీ కలిపి), మల్టీప్లెక్స్‌లో రూ.150 (జీఎస్టీ కలిపి) వరకు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సినిమా థియేటర్లకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి

## సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు.. ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్





ఏపీ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ శుభవార్త చెప్పింది. సచివాలయంలో పనిచేసే 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లు ఇచ్చింది. ఏపీ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ శుభవార్త చెప్పింది. సచివాలయంలో పనిచేసే 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లు ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్ది కొత్తగా ప్రమోషన్లు ఇచ్చామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా 50 మంది అధికారులకు లబ్ధి చేకూరిందని తెలిపాయి. త్వరలోనే మరో 100 %-% 150 మంది అధికారులు ప్రమోషన్లు పొందేందుకు మార్గం సుగమమైందని పేర్కొన్నాయి. 150 అధికారుల ప్రమోషన్ల మార్గాన్ని క్లియర్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు

## వర్షాకాల సమావేశాలు ప్రారంభం




ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు రాజధాని అమరావతిలో ప్రారంభం కానున్నాయి. అమరావతి : రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు రాజధాని అమరావతిలో ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బుధవారం శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ, డీజీపీ తోపాటు ఇతర కీలక అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలకు బందోబస్తుపై చర్చించారు. ఉభయసభల సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. కాగా ఈ సమావేశాలకు వైసీపీ సభ్యులు (%జూ వీవఎవతీం% ) హాజరు కావడంపై ఉత్కంఠ నెలకొని ఉంది. ఆ పార్టీ ఇప్పటి వరకు తాము సమావేశాలకు హాజరు అవుతామని ఇంకా ప్రకటించకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. తమ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశంగా ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉందని అన్నారు. సభకు వస్తే ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. గురువారం ఉదయం బీఏసీ సమావేశంలో శాసనసభ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తామని పేర్కొన్నారు

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఏపీ సీఎం చంద్రబాబుకు టీటీడీ చైర్మన్ ఆహ్వానం



ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆహ్వా నించారు. నుంచి ప్రారంభం కానున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యురాలు జానకి దేవి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆహ్వానించారు.ఈ మేరకు బుధవారం వెలగపూడిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలను అందించి వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్, ఈవో వివరించారు

# భారీగా సీనియర్ అధికారుల బదిలీలు కలెక్టర్లకు 10 టార్గెట్లు పెట్టిన చంద్రబాబు



జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 10 లక్ష్యాలను నిర్దేశించారు. వినూత్న ఆలోచనలు, కార్యాచరణతో వాటిని సాకారం చేయాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 10 లక్ష్యాలను నిర్దేశించారు. వినూత్న ఆలోచనలు, కార్యాచరణతో వాటిని సాకారం చేయాలని సూచించారు. రెండు రోజుల కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా మంగళవారం నాడు కలెక్టర్లు, ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు జీఎస్పీడీపీలో ఏటా 15 శాతంవృద్ధి రేటు సాధించాలి ఎక్కువ మందికి ఉద్యోగ వకాశాలు కల్పిం చడం పైదృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబం నుంచిఒక పారిశ్రామిక వేత్తను అభివృ ద్ధి చేయాలన్నది లక్ష్యం. నైపుణ్యం పోర్టల్‌ద్వారా శిక్షణనిస్తూ, వర్క్ ఫ్రమ్ హోంవంటివిధానాలతోఈ లక్ష్యాలనుసాధించాలి మీరుపనిచేయ డంతోపాటు టెక్నాలజీని వాడు కుంటూ క్షేత్రస్థాయి వరకు అందరితోనూ పనిచేయించాలి. క్రైమ్ రేటును ఈ ఏడాది 33 శాతం వరకు తగ్గించాలి. గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలి. అన్ని కార్యాలయాల్లో ఎలక్ట్రిక్ వాహనాలే ఉండాలి.సర్క్యులర్ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలి. పోలీస్ వ్యవస్థ కూడా ఇందులో భాగస్వామ్యం అవ్వాలి. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో క్లీన్ అండ్ గ్రీన్‌ను సంప్రదాయంగా తీసుకురావాలి. రోడ్లు, హైవేలు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి, లాజిస్టిక్స్ ఖర్చు తగ్గించేందుకు కృషి చేస్తున్నాం. వాటిని వేగంగా జరిగేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలిఎట్టుబడులు రావాలంటే ప్రభుత్వ విధానాలు బాగుంటే సరిపోదని.. ఎయిర్‌పోర్టుల వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో పీపీపీ విధానంలో పెట్టుబడులు రావాలి. దీనికోసం వేగంగా అనుమతులివ్వడంతో పాటు శాంతి భద్రతలు సవ్యంగా ఉండాలని సూచించారు.సంక్షేమ పథకాలను నిరాఘాటంగా క్షేత్రస్థాయికి చేరాలి.అధికారులు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుంది. పోలీసులతో పాటు ఇక్కడున్న ప్రతి ఒక్కరూ రోజూ గంటపాటు వ్యాయామం చేయాలి. పోలీసుల్లోనూ కొందరు వ్యాయమం మరిచిపోయారు. కష్టంగా పనిచేయొద్దు. స్మార్ట్ వర్క్ చేయండిఇవాళ, రేపట్లో భారీగా బదిలీలుసరైన వ్యక్తుల్ని, సరైన స్థానాల్లో నియమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఆ ప్రక్రియ మొదలైందని తెలిపారు. బుధ, గురువారాల్లో సీనియర్ అధికారుల బదిలీలు ఉంటాయని పేర్కొన్నారు. సరైన స్థానాల్లో వారిని కూర్చోబెడతామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ జవాబుదారీతనం నిర్దేశించి, బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తామన్నారు.

# ఆర్టీసీలో డ్రైవర్ జాబ్స్

### హైదరాబాద్ యువతకు సువర్ణావకాశం

### ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### జారీ చేసిన పోలీస్ నియామక మండలి




ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఇది మొట్టమొదటి నోటిఫికేషన్ అని కార్మిక సంఘాలు చెబుతున్నాయి?. ఆర్టీసీలో వెయ్యి డ్రైవర్?, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఇందులో 33 శాతం అంటే 322 డ్రైవర్?, 357 (48 శాతం) శ్రామిక్ పోస్టులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే భర్తీ చేయనున్నారు. ఇది నగరంలో ఉండే ఉద్యోగార్థులకు సువర్ణావకాశమే.రాష్ట్రవ్యాప్తంగా జారీ చేసిన శ్రామిక్ పోస్టుల్లో 48 శాతం నగరంలోనే భర్తీ చేయనున్నారు. ఇందులో మెకానిక్ (డీజిల్/మోటార్ వెహికిల్), షీట్‌మెటల్, ఫిట్టర్, ఆటో ఎలక్ట్రీషియన్/ఎలక్ట్రీషియన్, పెయింటర్, వెల్డర్, కట్టింగ్, స్యూయింగ్, మిల్‌రైట్ మెకానిక్ తదితర విభాగాలున్నాయి. అర్హత, పూర్తి వివరాలను www.tgprb.in వెబ్‌సైట్‌లో పరిశీలించొచ్చు.

పోస్టు పేరు – ఖాళీలు

1. డ్రైవర్స్ : 1000
2. శ్రామిక్ : 743

మొత్తం ఖాళీల సంఖ్య – 1,743

అర్హత : పోస్టులను అనుసరించి పదో తరగతి, ఐటీఐ పాస్ అవడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. పని అనుభవం ఉండాలి.వయో పరిమితి : 2025 జులై 1వ తేదీ నాటికి డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35 ఏళ్ల మధ్య వయసుండాలి. శ్రామిక్ పోస్టులకు 18 నుంచి 30 ఏళ్ల వయసు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 3 ఏళ్లు వయోపరిమితిలో సడలింపును ఇచ్చారు.

జీతం : నెలకు డ్రైవర్ పోస్టులకు రూ.20,960 – రూ.60,080లుగా ఉంది, శ్రామిక్ పోస్టులకు రూ.16,550 నుంచి రూ.45,030.

దరఖాస్తు ప్రక్రియ : పూర్తిగా ఆన్‌లైన్ చేయాలి.

దరఖాస్తు ప్రారంభ తేదీ : 2025 అక్టోబర్ 8.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ : 2025 అక్టోబర్ 28.

దరఖాస్తు ఫీజు : డ్రైవర్ పోస్టులకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.300, ఇతరులకు రూ.600లుగా పేర్కొన్నారు. శ్రామిక్ పోస్టులకు రూ.200, ఇతరులకు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక విధానం : ఫిజికల్ మెజర్ మెంట్ (%ూమీ%), మెడికల్, డ్రైవింగ్ టెస్టుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

హెవీ డ్రైవింగ్ లైసెన్స్ : భారీ వాహనాలు నడిపడం కోసం చెల్లుబాటు అయ్యే హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌ను అభ్యర్థులు కలిగి ఉండాలి. నోటిఫికేషన్ తేదీ అంటే సెప్టెంబరు 17 నాటికి కనీసం 18 నెలల పాటు వాహనం నిరంతరం నడిపిన అనుభవం ఉండాలి.మరో 1500 పోస్టులకు ప్రతిపాదనలు : నగరంలో ప్రజా రవాణాను గాడిన పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్న ఆర్టీసీ, రాష్ట్రవ్యాప్తంగా 1500 కండక్టర్ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపించింది. ఇందులోనూ సుమారు 500 పోస్టులు గ్రేటర్‌లోనే భర్తీ చేసే అవకాశముంది. సంస్థలో ఏటా రిటైర్మెంట్?లు పెరుగు తుండటంతో గత పదేళ్లలో 30 శాతం మందికి పైగా సిబ్బంది తగ్గారు. దీంతో ఉన్నవారిపై పని భారం విపరీతంగా పెరుగుతోంది. ఇందులో కండక్టర్ల సమస్య ఎక్కువగా ఉంది.

# కామధేనువు కాళేశ్వరం కాళేశ్వరం



ఎత్తిపోతల పథకం తెలంగాణకు వరప్రదాయిని అని, కామధేనువు, కల్పతరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం తెలంగాణకు వరప్రదాయిని అని, కామధేనువు, కల్పతరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి పట్టిన శనేశ్వరం కాంగ్రెస్ అని.. ఈ విషయాలు ప్రజలు తెలుసుకునేదాకా కష్టపడుదామని, సమిష్టిగా పోరాడుదామని బీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో తెలంగాణలోని ప్రతి బిడ్డ కేసీఆర్‌ను 'కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు'గా గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుడు రాకేశ్‌రెడ్డి రూపొందించిన కాళేశ్వరం డాక్యుమెంటరీని తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ డాక్యుమెంటరీని తెలంగాణలోని ప్రతి గడపకు తీసుకెళ్లాలని, ప్రతి ఒకరికీ చూపించాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాయాలు, నియోజకవర్గ కేంద్రాల్లో ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తానని చెప్పారు. అవసరమైతే ఫంక్షన్‌హాళ్లలో కూడా దీనిని ప్రదర్శించి కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్నది పచ్చి అబద్ధాలని నిరూపిద్దామని చెప్పారు. 'ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు, ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారం తప్పని నిరూపించేందుకు రాకేశ్‌రెడ్డి చేసిన ప్రయత్నం అభినందనీయం. డాక్యుమెంటరీని రూపొందించిన బృందానికి అభినందనలు' అని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ పనితనానికి ఇదో ఉదాహరణమేడిగడ్డ ప్రాజెక్టులో కుంగిన రెండు పిల్లర్లను 20 నెలలుగా ఎందుకు మరమ్మతు చేయడం లేదని అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో అడిగితే ప్రభుత్వం సమాధానమే చెప్పలేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్‌కి గోదావరి నీళ్లు ఎలా తీసుకొస్తారని ఒవైసీ అడిగితే సీఎం గుడ్లు తేలేశారని తెలిపారు. తెలంగాణ తలరాత మార్చిన కేసీఆర్ పనితనాన్ని ప్రపంచం ముందు ఘనంగా చెప్పుకోవడంలో పార్టీగా విఫలమయ్యామని అన్నారు. 'స్వాతంత్రానికి పూర్వం పోలవరం ప్రాజెక్టు ఆలోచన మొదలైంది. 1940లో పోలవరం ప్రాజెక్టు కట్టాలని అనుకుంటే 1980లో శంకుస్థాపన జరిగింది. 2004లో డిజైన్లు గీశారు. 2014 జూన్‌లో పనులు మొద లయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాజెక్టు పూర్తికాలేదు. 2027 డిసెంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నరు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016లో శంకుస్థాపన చేసి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా స్వల్పకాలంలో నిర్మించారు కేసీఆర్. కేసీఆర్ పనితనానికి, ఇతర ముఖ్యమంత్రుల పనితనానికి ఇంతకు మించిన ఉదాహరణ ఉండదు' అని కేటీఆర్ పేర్కొన్నారు.చివరి మడికే నీళ్లు రాకపోయేవిపోచంపాడు ప్రాజెక్టు కింద ఉన్న ఆర్మూరు నియోజకవర్గంలోని చివరి మడికే నీళు రాకపోయేవని కేటీఆర్ గుర్తుచేశారు. 'సముద్రమట్టానికి 110 – 120 మీటర్ల ఎత్తులో కృష్ణా నది ప్రవహిస్తే, గోదావరి 80 నుంచి 100 మీటర్ల ఎత్తు నుంచి ప్రవహిస్తుంది. సముద్రమట్టానికి 80 మీటర్ల ఎత్తులో ఉన్న గోదావరి నదిని మేడిగడ్డ వద్ద ఒడిసిపట్టి సముద్ర మట్టానికి 535 మీటర్ల ఎత్తులో ఉన్న హైదరాబాద్‌కు తీసుకొచ్చిన బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం. హైదరాబాద్ నెత్తిపైనున్న నీటి కుండ కొండపోచమ్మ సాగర్‌తో ఇంకో 50 ఏండ్ల వరకు నగరానికి తాగునీటి కొరత రాదు' అని కేటీఆర్ పేర్కొన్నారు. రూ.1,100 కోట్లతో కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేటకు నీళు తీసుకొచ్చే ప్రాజెక్టుకు గతంలోనే కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు పంపేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఆ ప్రాజెక్టు అంచనాలను ఏడు రెట్లు పెంచి రూ.7,400 కోట్లు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాలోతు కవిత, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, పట్నం నరేందర్‌రెడ్డి, పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, నోముల భగత్, మాజీ కార్పొరేషన్ల చైర్మన్లు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, చిరుమళ్ల రాకేశ్, గజ్జెల నగేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాయకులు తుల ఉమ, శుభప్రద్‌పటేల్, పడాల సతీశ్, కడారి స్వామి తదితరులు పాల్గొన్నారు.రైతుల నుంచి కేసీఆర్‌ను దూరం చేసే కుట్ర: జగదీశ్‌రెడ్డిఏ రైతుల సంక్షేమం కోసమైతే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారో.. ఆ రైతుల నుంచి కేసీఆర్‌ను దూరం చేయడానికి కొన్ని శక్తులు ఏకమయ్యాయని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం కట్టడం ద్వారా తమకు నష్టం జరుగుతుందని బనకచర్లకు లైన్‌క్లియర్ కావడం లేదని, కాళేశ్వరాన్ని వ్యతిరేకించే శక్తులకు మీడియాను అడ్డం పెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఉద్యమ సమయంలో 10-14 గంటలు పనిచేస్తే, అధికారంలో సీఎంగా 18-20 గంటలు కూడా పనిచేశారని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలించేవారని తెలిపారు.పిట్ట మనసులో కాళేశ్వరం: కేఆర్ సురేశ్‌రెడ్డిగంగను గుట్ట ఎక్కించి తెలంగాణను గట్టెక్కించిన మహనీయుడు కేసీఆర్ అని రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి ప్రశంసించారు. 20 ఏండ్లు అధికార, ప్రతిపక్ష సభ్యుడిగా గోదావరి నీళ్ల కోసం పోరాడానని, నేడు కాళేశ్వరం జలాలు పొలాల్లో పారి రికార్డు స్థాయిలో పంట పండుతుంటే సంతోషమేస్తున్నదని చెప్పారు. 'నాకు చిన్నప్పటి పాట గుర్తుకొస్తున్నది.. 'గోదారి గట్టుంది.. గట్టుమీద చెట్టు ఉంది.. చెట్టు కొమ్మన పిట్టుంది.. పిట్టమనసులో ఏముంది? అంటే.. గోదావరి జలాలు తెలంగాణ ప్రజలకు అందించే కాళేశ్వరం ఉన్నది అని పేర్కొన్నారు. కేవలం ఆరేండ్లలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు నిర్మించి, ప్రజలకు నీళ్లు అందించి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని ప్రశంసించారు.సవ్వడే తప్ప.. గొంతు తడపలే: గంగులమేడిగడ్డ ప్రాజెక్టును కేసీఆర్ కేవలం 37 నెలల్లోనే రికార్డు టైమ్‌లో కేసీఆర్ నిర్మించారని మాజీ మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. 2016 మే 2న అడవిలాంటి ప్రాంతంలో మేడిగడ్డ బరాజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 2019 జూన్ 16 నాడు బరాజ్‌ను ప్రారంభించామని తెలిపారు. ప్రపంచంలో ఇంత తక్కువ టైమ్‌లో ఇంత భారీ ప్రాజెక్టును ఎవరూ కట్టి ఉండరని, అలాంటి మహత్తర యజ్ఞంలో తమను భాగస్వాములను చేసిన కేసీఆర్‌కు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్టు తెలిపారు. 'మా ఊరు వెల్గటూరు మండలం పైడిపల్లి గ్రామం. గోదావరికి కిలోమీటర్ దూరంలోనే ఉండేది. రాత్రివేళల్లో గోదావరి ప్రవాహం సవ్వడి వినిపించేది. కానీ, గోదావరి నీళ్లు గొంతును తడపలేదు. పొలాల్లో పారలేదు. సాగు నీళ్లు పొలాలకు మలుపుకొచ్చేందుకు మా తాతలు, నేంచి మూడు మార్గాల ద్వారా నీళ్లు తీసుకొనేలా గొప్ప డిజైన్‌తో నిర్మించినట్టు తెలిపారు. సాధారణ వర్షపాతం నమోదైనా గోదావరి నిండితే కాకతీయ కాల్వ ద్వారా నీళ్లు తీసుకోవడం ఒక మార్గమని చెప్పారు. మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైతే ఎస్సారెస్పీ నిండితే వరద కాలువ ద్వారా నీళ్లు నింపుకోవడం మరో మార్గమని తెలిపారు. ఈ రెండూ లేనప్పుడు తెలంగాణకు కరువొస్తే గోదావరిలో నీళ్లు ఉండేది ఒక్క మేడిగడ్డలో మాత్రమేనని, అందుకే కాకాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్టు అని, రాకేశ్‌రెడ్డి రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ బాగున్నదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశంసించారు. నాడు కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని, మానవ మాత్రులు ఎవరూ పడనంత కష్టం కేసీఆర్ పడ్డారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేశారని చెప్పారు. కాంట్రాక్టు సంస్థ అధిపతులతో కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఇది మీకు ఒక ప్రాజెక్టు మాత్రమే. కానీ, తెలంగాణ ప్రజలకు ఇది జీవితం' అని చెప్పారని గుర్తుచేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన పరికరాలు పంజాబ్‌లో దొరుకుతాయి.. అంటే అక్కడి షాపువాళ్లతో కూడా కేసీఆర్ స్వయంగా మాట్లాడి త్వరగా వచ్చేలా చేశారని తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# ఇంట్లోనే కూరగాయలు పండించుకోండి.. ఎలాగంటే..

వర్షాకాలం వచ్చింది.. కూరగాయల రేట్లు తగ్గుతాయనుకుంటే.. మార్కెట్ వెళ్లాలంటేనే భయపడుతున్నారు జనాలు. కూరలు కొనలేక... పిల్లలకు పచ్చడి మెతుకులు పెట్టలేక సామాన్య మధ్యతరగతి ప్రజల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు వానాకాలం వచ్చింది. దేవుడి దయ వలన వర్షాలు కూడా బాగానే పడుతున్నాయి. ఇంట్లో ఏదో మూల చిన్న పాదులు పెట్టుకుంటే మీరే కాదు.. చుట్టుపక్కల వారికి కూడా కూరగాయాలు ఇవ్వవచ్చు. పల్లెల్లోనే కాదు పట్టణాల్లో కూడా చాలా తేలికగా కూరగాయలు పండించవచ్చు. వాసకాలంలో ఇంట్లోనే ఈజీగా పెరిగే కొన్ని కాయగూరలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం.

కాయగూరల రేట్లు చూస్తే కూర కూడ వండుకునే పరిస్థితి లేదు. వంటిట్లో కూరల బుట్ట ఖాళీ.. ఫ్రిజ్ లో పాలు.. పెరుగు తప్ప ఏకూర కనపడం లేదు. జిహ్వ చాపల్యానికి తాళం వేసి మరీ వారంలో ఎక్కువ సార్లు ఉల్లిగడ్డ, ఆలుగడ్డ, కోడిగుడ్డుతో అడ్జెస్ట్ అయితున్నారు. ఎండాకాలం ఇండ్లలో కాయగూరలు పెంచుకోవడం ఎట్లాగు కుదరదు. కానీ, ఇప్పుడు వానాకాలం వచ్చింది. ఇంటి దగ్గర ఏదో కొద్దిగా మూలలో ఏదో విత్తనం నాటితే కాస్తంతా పొట్టనిండా కూడు తినొచ్చు. ఫస్ట్ వాన పడగానే పల్లెల్లో రైతులు పొలాల్లో విత్తనాలు వేస్తారు. ఇక ఇంటిదగ్గర పెరట్లో కట్టె పుల్లతో ఇట్లా అని చిక్కుడు, తోటకూర, బచ్చలి ఇలా ఓపికను బట్టి రకరకాల విత్తనాలు పెడ్తారు. కొన్ని మొక్కలు ఇంటి చుట్టూ తీగలా వచ్చి .. వినాయకచవితి నుంచి దీపావళి, సంక్రాంతి వరకు కూరగాయల మార్కెట్ కు వెళ్లే అవసరం లేకుండా చేస్తాయి. టౌన్ లు, సిటీల్లో ఉన్నవాళ్లు కూడా ఈ కూరగాయలను పండించుకోవచ్చు. . గ్రౌండ్ ఫ్లోర్ లో కాకుండా ఫస్ట్‌ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ ఇలా నివసించేవారు టెర్రస్ మీద, బాల్కనిలో తొట్టిలు, బ్యాగులు పెట్టి పెంచుకునే కాయగూర మొక్కలు కూడా ఉన్నాయి. వీటికి ఎరువులు అక్కర్లేదు. పురుగుల మందు అవసరం రానే రాదు. వానదేవుడు మోహం చాటేసినప్పుడు కొన్ని నీళ్లుపోస్తే చాలు.. ఎంచక్కా.. ఇంట్లోనే పండిన కూరలను ఆస్వాదించవచ్చు.



**దోసకాయ:** వానాకాలంలో మంచిగ పండే కాయగూరల్లో దోసకాయ ఒకటి. దోసకాయ విత్తు వేసిన చోట మంచి మట్టి ఉండేటట్టు చూసుకోవాలి. ఎండ బాగ తగిలే ప్లేస్ పెట్టి.. రోజూ కొన్నినీళ్లు పోస్తే చాలు. వీటిని తొట్టెల్లో కూడా పెంచొచ్చు. దోసకాయ ఇత్తులు మార్కెట్ లో తక్కువ ధరకే దొరుకుతాయి. దోసకాయను ఎండబెట్టి...ఈజీగా ఇంట్లోనే విత్తనాలను చేసుకోవచ్చు.

**బెండకాయ:** మనదేశంలో ఎక్కువ మంది ఇష్టపడే కాయగూరల్లో మొదటిస్థానం బెండకాయదే! అయితే, బెండకాయ పొలాల్లో మాత్రమే పండే కాయగూర అనుకుంటారు చాలామంది. ఈ మాట కేవలం ఎండాకాలానికే సరిపోతుంది. వాసకాలంలో బెండకాయ ఇంటి దగ్గరే హాయిగా పండించుకోవచ్చు. బాల్కనీలో తొట్టెలు పెట్టి అప్పుడప్పుడు నీళ్లు పోస్తే చాలు! గోడ దగ్గరపెడితే ఈ చెట్లు చూసేవాళ్లకు అందంగా కనిపిస్తాయి.

**టొమాటో:** మన దగ్గర ఎనభై శాతం కూరల్లో కచ్చితంగా టొమాటో ఉండాల్సిందే! వాస్తవానికి ఇది టొమాటోపండు. దీంట్లో సి -విటమిన్ పుష్కలం. మురిగిపోయిన టొమాటోలు పెరట్లో ఏదో ఒక మూలకు పారేస్తేనే.. ఒక్కవాన పడగానే నారు పెరుగుతది. ఈ వానాకాలంలో అన్నింటికన్నా.. ఈజీగా పెరిగే వాటిలో టొమాటోనే నంబర్ వన్. వీటిని కూడా తొట్టిల్లో పెంచుకోవచ్చు. టొమాటో విత్తనాలు కూడా టొమాటోల్ని ఎండబెట్టి చేసుకోవచ్చు.

**ముల్లంగి :** ముల్లంగి అంటే తెల్వనోళ్లు చాలామంది ఉంటారు. ఇక, దాన్ని కొత్తగా చూసినవాళ్లు ఇది ఎక్కడ పండిస్తారోనని డౌట్ పడ్తారు. ముల్లంగితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. సలాడ్,సాంబార్లో వేస్తే.. లొట్టలేసుకుని తింటరు. ఇంకా ఎన్నో కూరల్లో ముల్లంగి స్పెషల్? గా వాడతారు. వానాకాలంలో ముల్లంగి ప్రయోగాన్ని ఇంటిపట్టునే చేయొచ్చు. ముల్లంగి విత్తనాలు మార్కెట్ లో దొరుకుతాయి.

**తీగలు:** ఇంట్లో ఇంచు స్థలం ఉన్న చాలు అక్కడో విత్తనం పడేస్తే.. అవి ఇంటిమీదికి తీగ పారి గంపెడు కాయగూరల్ని ఇస్తాయి.. మీకే కాదు మీరు తిన్నంక మిగిలిన వాటిని పక్కింటోళ్లకు ఇవ్వవచ్చు. అలాంటి వాటిలో బీరకాయ, పొట్లకాయ, ఆనపకాయ, గుమ్మడికాయ, కాకరకాయ చిక్కుడు కాయ ముందు వరసలో ఉంటాయి.

ట్రెంకి వాసలు పడకుంటే.. రోజుకోసారి వాటి మొదళ్ల తడిపితే చాలు! ఇవి ఏ మట్టిలోనైనా పెరుగుతయి. ఎలాంటి ఎరువులూ, కెమికల్స్ వీటికి అవసరం లేదు. వీటిని తొట్టిలో పెట్టికూడా తీగలు ఇంటిపైకి తీగలు పారించుకోవచ్చు.

# ప్లాస్టిక్, యూరియా, కల్తీ చక్కెరను కనిపెట్టండిలా



నేటి రోజుల్లో స్వచ్ఛమైన ఆహారం దొరకడం కష్టంగా మారిపోయింది. అధిక లాభాలు పొందాలన్న ఆలోచనతో ఆరోగ్యానికి ఎంతో హాని కలిగించే రసాయనాలను కలిపి ప్రతి ఆహారాన్ని కల్తీ చేసి అమ్మేస్తున్నారు. స్వచ్ఛమైన వస్తువుకు, కల్తీ వస్తువుకు మధ్య తేడాను గుర్తించడం కష్టంగా మారిపోతుంది. అదేవిధంగా, ఈ రోజుల్లో కొంతమంది చక్కెరను కూడా కల్తీ చేసి అమ్ముతున్నారు. పంచదారలో యూరియాను కలిపి అమ్మేస్తున్నారు. వీటితో పాటు చిన్న చిన్న ప్లాస్టిక్ ముక్కలను పొడి చేసి కలుపుతున్నారు. చాక్ పౌడర్, తెల్ల ఇసుక కలిపి కల్తీ చక్కెరను తయారు చేస్తున్నారు. ఈ విషపూరిత చక్కెరను తినడం వల్ల ఎన్నో ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. ఇలా కల్తీ అయిన చక్కెరను ఎలా గుర్తించాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

**క్యాన్సర్ కారకం...**

ఇలాంటి కల్తీ చక్కెర తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం పడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇలా పంచదారను తినడం వల్ల విరేచనాలు, గుండె జబ్బులు, మధుమేహం, అలెర్జీల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్లాస్టిక్ చక్కెర తినడం వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. అంతేకాకుండా పంచదారలో కలిపిన యూరియా వల్ల కిడ్నీలకు చాలా హానికరం.

**ఇలా కనిపెట్టండి...**

కల్తీ చక్కెరను గుర్తించడానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ కొన్ని సులభమైన మార్గాలను ఇచ్చింది. దీని సహాయంతో మీరు స్వచ్ఛమైన పంచదరాను, కల్తీ చక్కెరను సులభంగా గుర్తించవచ్చు. చక్కెరలో సున్నం లేదా ప్లాస్టిక్ పొడి ఉందో లేదో తనిఖీ చేయడానికి చిన్న పరీక్ష చేయాలి. ఇందుకోసం ఒక గాజు గ్లాసులో నీటిని తీసుకోండి. ఆ నీటిలో ఒక టీస్పూన్ పంచదార వేసి కరిగించాలి. పంచదార నీటిలో బాగా కరిగితే అది స్వచ్ఛంగా ఉంటుంది. అలా కాకుండా నీళ్లలో కొన్ని కణాలు కరగకుండా చిన్నగా కనిపిస్తూ ఉంటే అది కల్తీదని అర్థం. ప్లాస్టిక్ కణాలు కలిస్తే దాని కణాలు నీటి కింది భాగంలో గడ్డకట్టుకుపోవడం కనిపిస్తుంది.

చక్కెరలో యూరియాను కలిపి ఉంటే ఎఫ్ఎస్ఎస్ఏఐ మరో సులభమైన మార్గాన్ని సూచించింది. ఇందుకోసం నీటిలో పంచదారను కలిపి కరిగించాలి. ఆ నీరు అమ్మోనియా వాసన వస్తే అది కల్తీ చక్కెర అని అర్థం. వాసన రాకపోతే పంచదార స్వచ్ఛమైనది అర్థం చేసుకోవాలి.

స్వచ్ఛమైన పంచదారను కూడా అతిగా తింటే సమస్యలు తప్పవు. శరీరానికి అవసరమైనదానికంటే అధికంగా పంచదారను తింటే అధిక నిద్ర వచ్చేస్తుంది. తీవ్ర అలసటగా అనిపిస్తుంది. కొందరిలో మొటిమల సమస్యలు ఎక్కువైపోతాయి. పొట్ట భాగంలో కొవ్వు పెరుగుతుంది. త్వరగా బరువు పెరిగే అవకాశం ఎక్కువ. చక్కెర అధికంగా ఉన్న ఆహారం తినడం వల్ల ఇతర ప్రాణాంకత వ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఎక్కువే. కాబట్టి పంచదారను ఎంత తక్కువగా తింటే మంచిది.

## జుట్టు ఒత్తుగా పెరగాలంటే

# ఈ శ్రీలంక ఆయిల్ వాడాల్సిందే..

మారుతున్న వాతావరణం ఆరోగ్యంతో పాటు జుట్టును కూడా దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చెమట ధూళి కారణంగా జుట్టు రాలడం ప్రతి ఒక్కరు ఎదుర్కొనే సమస్య. తల దువ్వుతున్నప్పుడు జుట్టు గుప్పిళ్ల కొద్దీ ఊడిపోతూ ఉంటుంది. ఇది చాలామందిలో డిప్రెషన్ కు దారితీస్తుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టడానికి చాలా ఉత్పత్తులు వాడి ప్రయోజనం లేక నిరాశ పడుతుంటారు. అలాంటి వారికి మెరుగ్గా ఉపయోగపడేదే శ్రీలంక హెర్బల్ హెయిర్ ఆయిల్. శ్రీలంక ప్రజలు సాంప్రదాయ పద్దతిలో తయారుచేసే ఈ ఆయిల్ జుట్టు రాలడాన్ని నియంత్రించడమే కాకుండా జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరిగేలా కూడా చేస్తుంది. ఈ నూనెను ఎలా తయారు చేయాలో.. దీనికి కావలసిన పదార్థాలేంటో తెలుసుకుంటే..

జాగ్రత్త.. బొప్పాయిని ఈ ఆహారాలతో కలిపి అసలు తినకూడదు..!

కావలసిన పదార్థాలు.. కొబ్బరినూనె.. 3 కప్పులు,,సన్ ఫ్లవర్ నూనె.. 1 కప్పు,,నువ్వుల నూనె.. 1 కప్పు, ఆలివ్ నూనె.. 1 కప్పు, బృంగరాజ్ పొడి.. 2 టీస్పూన్లు, ఉసిరి పొడి.. 2 టీస్పూన్లు, మందార పువ్వు పొడి.. 1 టీస్పూన్,శీకాకాయ పొడి.. 1 టీస్పూన్, కుంకుడు కాయ పొడి.. 1 టీస్పూన్, గోరింటాకులు.. 1 కప్పు, కరివేపాకులు.. గుప్పెడు

ఈ 5 ఆహారాలు తింటూ ఉంటే చాలు.. పోషకాహార లోపం మిమ్మల్ని టచ్ చేయదు..!

**తయారువిధానం..**

స్టౌ మీద ఇనుప బాణిలి ఉంచి అందులో పైన చెప్పుకున్న నూనెలను అన్నీ వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. నూనె వేడి అయ్యాక అందులో పైన చెప్పుకున్న పొడులు, ఆకులు అన్నీ వేసి సన్నని మంట మీద ఉడికించాలి. ఈ మిశ్రమాన్ని సుమారు 30 నిమిషాలు సన్నని మంట మీద ఉడికించిన తరువాత స్టౌ ఆప్ చేయాలి. నూనె చల్లారిన తరువాత ఫిల్టర్ చేసి గాజు సీసాలో నిల్వచేసుకోవాలి. ఈ నూనెను అలాగే నేరుగా అప్లై చేయవచ్చు. లేదంటే అప్పటికప్పుడు కొద్ది నూనెను వేడి చేసి గోరువెచ్చగా జుట్టుకు పట్టించవచ్చు. ఈ నూనెను సన్నని మంట మీద ఉడికించాలి తప్ప పెద్ద మంట మీద ఉంచకూడదు. దీన్ని కనీసం ఒక నెలరోజుల పాటూ కంటిన్యూగా వాడితే మెరుగైన ఫలితాలు ఉంటాయి.



# మొబైల్ ఛార్జింగ్‌లో 80:20 నియమం అంటే ఏమిటో మీకు తెలుసా?



స్మార్ట్‌ఫోన్‌ల యుగంలో జీవితం కూడా స్మార్ట్‌గా మారిపోయింది. స్మార్ట్‌ఫోన్‌లపై ప్రజల్లో క్రేజ్ పెరుగుతోంది. అన్ని పనులు ఈ ఫోన్ ద్వారానే జరుగుతాయి. ఫోన్‌లో పెరుగుతున్న బిజీ కారణంగా, దానిని ఛార్జ్ చేయడం చాలా ముఖ్యం. ఇది ఛార్జ్ చేయకపోతే మీ స్మార్ట్ ఫోన్ కేవలం బాక్స్‌గా మిగిలిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో స్మార్ట్‌ఫోన్‌ను ఎలా ఛార్జ్ చేయాలో చాలామందికి తెలియదా? మీరు ఫోన్ బ్యాటరీని సరిగ్గా ఛార్జ్ చేస్తే, అది బ్యాటరీ జీవితాన్ని పెంచుతుంది. దీని కోసం మీరు ఎల్లప్పుడూ 80-20 నియమాన్ని గుర్తుంచుకోవాలి. ఫోన్ బ్యాటరీ చాలా ముఖ్యమైనది. కాలక్రమేణా బ్యాటరీ చెడిపోవడం ప్రారంభిస్తే, ఫోన్ కూడా పాడైపోతుందని అర్థం. అందువల్ల, ఫోన్ ఛార్జింగ్ కోసం కొన్ని నియమాలను అనుసరించడం చాలా ముఖ్యం. తద్వారా ఫోన్ త్వరగా పాడైపోదు.

వాస్తవానికి ఫోన్ బ్యాటరీ 0 శాతానికి చేరుకున్నప్పుడు మాత్రమే ఛార్జ్ చేయాలని చాలా భావిస్తుంటారు. కానీ అది సరైంది కాదంటున్నారు టెక్ నిపుణులు. అదే సమయంలో అది 100 శాతం చేయాలనుకుంటారు. మీరు కూడా ఇలా చేస్తే పొరపాటు చేస్తున్నట్లేనని అంటున్నారు. ఫోన్ బ్యాటరీని పూర్తిగా డిస్చార్జ్ చేయకూడదని లేదా పూర్తిగా ఛార్జ్ చేయకూడదని నిపుణులు అంటున్నారు. ఎప్పుడైనా సరే ఫోన్ ఛార్జింగ్ చేసేటప్పుడు 20:80 నిష్పత్తిని గుర్తుంచుకోవాలంటున్నారు. దీని అర్థం బ్యాటరీ 20 శాతం వద్ద ఉన్నప్పుడు దానిని ఛార్జ్ చేయాలి. అలాగే ఛార్జింగ్ 80 శాతానికి రాగానే డిస్‌ఛార్జ్ చేయాలి. దీనినే 20:80 నిష్పత్తి అంటారు. కొంతమంది నిపుణులు బ్యాటరీని 90 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చని చెబుతుంటారు. మీరు ఈ నియమాన్ని పాటిస్తే మీ బ్యాటరీ లైఫ్ పెరుగుతుంది.

ఫోన్‌ను ఛార్జ్‌లో పెట్టి ఉపయోగించడం ప్రారంభించే వారు చాలా మంది ఉన్నారు. ఇది అస్సలు చేయకూడదు. ఫోన్ ప్రాసెసర్‌పై ఒత్తిడి పెంచడమే దీనికి కారణం. ఫోన్‌ను ఛార్జ్ చేస్తున్నప్పుడు, మీరు కంపెనీ నుండి అందుకున్న ఛార్జర్‌ని ఉపయోగించండి. ఇది కాకుండా, మీ ఛార్జర్ దెబ్బతిన్నట్లయితే, మీరు కంపెనీ ఛార్జర్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. కంపెనీ ఛార్జర్ కాకుండా ఇతర ఛార్జర్లను వాడినట్లయితే ఫోన్ త్వరగా పాడైపోయే అవకాశం ఉందంటున్నారు.

# పానీపూరీ తింటే క్యాన్సర్ ఖాయం..





**కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం!**

ఏం తినాలన్నా భయమేస్తోంది.. ఏది తిన్నా క్యాన్సర్ అంటున్నారు.. ఏ పదార్థం గురించి తనిఖీ చేసినా క్యాన్సర్ కారకాలు ఉన్నాయంటున్నారు. ఈ కెమికల్స్, రసాయానాల సంగతి అటు ఉంచితే హెూటల్, రెస్టారెంట్ నుంచి ఏం కొనాలన్నా చెమటలు పడుతున్నాయి. ఎందుకంటే చికెన్ బిర్యానీ ఆర్డర్ చేస్తే అందులో బొద్దింకలను కలిపి కీటకాల బిర్యానీ అందిస్తున్నారు. నల్లీ బిర్యానీ ఆర్డర్ చేస్తే బల్లి బిర్యానీ ఇస్తున్నారు. సరే ఈ బిర్యానీలన్నీ కాస్త ఖర్చుతో కూడు కున్నవి. డబ్బులు ఉంటే కొను కొవచ్చు లేదంటే లేదు.. అయితే పేద, మధ్య తరగతి నుంచి ధనికులు వరకు ఎక్కువగా కుమ్మేసే పానీపూరీలను కూడా తినలేని దుస్థితి దాపరించడం దుర్మార్గం. సామాన్యులకు అత్యంత ఇష్టమైన పానీపూరీలోనూ క్యాన్సర్ కారకాలు ఉండడం బాధాకరం!. కర్ణాటకలోని పానీపూరీ షాప్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. పానీపూరీ శాంపిల్స్‌ను పరీక్షించారు. ఈ పరీక్షల్లో షాకింగ్ విషయాలు వెలుగుచూశాయి. కర్ణాటకలో అమ్ముడవుతున్న పానీపూరీలు ఆరోగ్యానికి హానికరమైనవని ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చారు. సేకరించిన 260 శాంపిల్స్‌లో 41 శాంపిల్స్‌లో ఆర్టిఫిషియల్ కలర్స్, క్యాన్సర్‌కు కారణమయ్యే కార్సినోజెనిక్ ఏజెంట్లను అధికారులు గుర్తించారు. ఇందులో 18 శాంపిల్స్ అయితే అసలు మనుషులు తినడానికి పనికిరావని తేలింది. పానీపూరీ సాస్, స్వీట్ చిల్లీ పౌడర్‌లో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. చాలా శాంపిళ్లలో సన్ సెట్ యెల్లో , బ్రిలియంట్ బ్లూ, కార్మోసిన్ రంగులు ఉన్నట్లు గుర్తించారు. ఇక 19 శాంపిళ్లలో సింథటిక్ కలర్స్ ఉన్నాయి. దీంతో కర్ణాటక సర్కార్ సీరియస్ అయ్యింది. పానీపూరీ తయారీలో ఆర్టిఫిషియల్ కలర్స్‌తో తయారు చేసే సాస్‌లు, స్వీట్ చిల్లీ పౌడర్లను రాష్ట్రవ్యాప్తంగా నిషేధించే ఆలోచనలో అక్కడి ప్రభుత్వం ఉంది. నిజానికి కర్ణాటకలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫుడ్ సేఫ్టీపై బాగా ఫోకస్ చేసింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న గోబీ మంచూరియన్‌ను ముందుగా బ్యాన్ చేసింది. ఆ తర్వాత కబాబ్‌లు, చికెన్, చేపలు, శాఖాహార వంటకాలతో సహా వివిధ ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులను ఉపయోగించడాన్ని నిషేధించింది. తెలంగాణ ప్రభుత్వం సైతం ఇటీవల హెూటల్స్, రెస్టారెంట్లపై వరుసగా దాడులు నిర్వహిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఫుడ్ కలర్స్ వాడేవారిపై చర్యలు తీసుకుంటుంది. పరిశుభ్రత పాటించని వారిపై సైతం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ సైతం ఇలాంటి పదార్థాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే చర్చ సాగుతోంది.

# భూమిపై ఏ జీవి కూడా మిగలదు..!

భూమిపై మనుషులు, జంతువులు సహా ఏ ప్రాణి కూడా జీవించదని, భూమి పూర్తిగా నాశనమైపోతుందని శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు తెలిపారు.ఢిల్లీ మెయిల్ నివేదిక ప్రకారం, బ్రిస్టల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కంప్యూటర్ సిమ్యులేషన్ టెక్నాలజీని ఉపయోగించి ఈ పరిశోధనను చేపట్టారు. ఇందులో మరో 250 మిలియన్ సంవత్సరాల తర్వాత భూమిపై ప్రళయం సంభవించే అవకాశం ఉందని కనుగొన్నారు. శాస్త్రవేత్తల ప్రకారం, భూమి ఉష్ణోగ్రత 70 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుంది. ఇలాంటి వాతావరణంలో భూమిపై ఏ జీవి జీవించలేదు. వేడి కారణంగా అన్నీ నశిస్తాయని తెలిపారు.మనం భూమి నుండి కార్బన్‌ను బయటకు పంపే రేటు కారణంగా ఈ విపత్తు త్వరలో సంభవించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. 66 మిలియన్ సంవత్సరాల క్రితం ఇలాంటిదే జరిగిందని, దాని కారణంగా డైనోసార్‌లు చనిపోయాయని తెలిపారు. ఆ సమయంలో ప్రపంచంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయి బహుశా ఇప్పుడు ఉన్న దానికంటే రెండింతలు ఎక్కువగా ఉంటుందని పరిశోధనా బృందం అధిపతి అలెగ్జాండర్ ఫార్న్స్‌వర్త్ చెప్పారు. దీని కారణంగా, శరీరం వేడిగా ఉంటుంది. ప్రజలు చనిపోతారు. భూమి మొదట వేడెక్కుతుందని, ఆ తర్వాత పొడిగా ఉంటుందని, చివరకు నివాసస్థలం మారుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతే కాకుండా వేడికి తట్టుకోలేక అగ్నిపర్వతాలు పేలిపోతాయని, భూమి పై చాలా వరకు అగ్నిపర్వతాలతో కప్పబడి ఉంటుందని కూడా చెబుతున్నారు.అలా జరగటం వల్ల అది పెద్ద మొత్తంలో కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తుంది. దీంతో ప్రజలు,జంతువులు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడి క్రమంగా భూమిపై నశిస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.



## పిల్లలకు పౌష్టిక ఆహారం అదించడం అంటే పెద్ద టాస్కే కదా..



పిల్లలకు పౌష్టిక ఆహారం అదించడం అంటే పెద్ద టాస్కే కదా. వీరికి మంచి ఆహారం అందించాలి. బయట తయరు చేసిన వాటిని పిల్లలకు పెట్టడం మంచిది కాదు. ఎన్నో రకాల పదార్థాలు కల్తీ అవుతున్న ఈ కాలంలో పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరి వీరికి పౌష్టికాహారం ఎలా అందించాలి అను కుంటున్నారా? ఇప్పుడు మంచి పోషకాలు కలిగిన ఓ ఆహారం గురించి తెలుసు కుందాం. అదే ఉగ్గు. ఉగ్గులో చాలా పోషకాలు, విటమిన్లు ఉంటాయి. దీన్ని ఆరు నెలల పిల్లలకు మాత్రమే తినిపించాలి. బయట నుంచి తీసుకొని వచ్చే సెర్లాక్ లకు బదులు పిల్లలకు ఉగ్గు అందివవ్వడే ఉత్తమం అంటారు పెద్దలు. ఎందుకంటే ఈ ఉగ్గు ద్వారా పిల్లలకు అన్ని రకాల విటమిన్లు, పోషకాలు అందించవచ్చు. దీన్ని బియ్యం, పప్పులతో తయారుచేస్తారు. మరి మీ పిల్లలకు దీన్ని పెట్టాలి అనుకుంటున్నారా? బియ్యం, కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, శనగపప్పు, బాదం, క్యాష్ నట్స్ . బియ్యం తీసుకున్న దానిలో పావు వంతు ఈ పప్పులు తీసుకోవాలి. బియ్యాన్ని నీళ్లతో శుభ్రంగా కడికి ఫ్యాన్ గాలికి ఆరబెట్టాలి. అలాగే పప్పులను కూడా కడిగి ఎండలో ఎండబెట్టాలి. ఫస్ట్ స్టవ్ ఆన్ చేసి ఒక బౌల్లో వన్ టేబుల్ స్పూన్ నెయ్యి వేసి బియ్యని దొరగా వేయించాలి. వాటిని పక్కకి పెట్టి, పప్పులు కూడా కొంచెం నెయ్యి వేసి దొరగా వేయించుకోవాలి. వేడి చల్లారిన తరువాత వీటిని వేరువేరుగా మెత్తగా పౌడర్ చేసుకోవాలి. ఈ పౌడర్ ని జల్లడ పట్టాలి. అంతే ఉగ్గు పౌడర్ రెడీ అయినట్టే. ఉగ్గు తయారు చేసే విధానం: ఒక గిన్నె లో టీ గ్లాస్ వాటర్ తీసుకొని స్టవ్ ఆన్ చేసి నీటిని బాగా మరగించాలి. మరొక గ్లాస్ లో టేబుల్ స్పూన్ ఉగ్గు పౌడర్ను కొన్ని వాటర్ లో కలిపి ఆ మరిగే నీటిలో పోసి బాగా కలపాలి. లేకపోతే ఉండలు కడుతాయి. మెత్తగా జారుడుగా అవ్వాలి. అప్పుడు ఉగ్గు తయారు అయినట్టూ. చల్లారిన తర్వాత తినిపిస్తే సరిపోతుంది. ఈ ఉగ్గు ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా తయారుచేసి పిల్లలకు పెట్టాలి.

## అమరావతి నుంచి హైదరాబాద్‌కు కేవలం 3 గంటల్లోనే

తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య వేగ వంతమైన ప్రయాణానికి అడుగులు పడుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలకమైన బీబీనగర్ - నల్లపాడు రెండో రైల్వే లైను ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు తొలి దశలో భాగంగా ఈ మార్గాల మధ్య రెండో రైల్వే లైన్ నిర్మాణం, విద్యుద్దీకరణ పనులు ప్రారంభ మయ్యాయి. ప్రాజెక్టు పనులు పూర్తి అయితే ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కేవలం మూడు గంటల్లో చేరుకోవచ్చు.ఈ పనులు సకాలంలో పూర్తయ్యితే రెండు రాజధానుల మధ్య సులువుగా రాకపోకలు సాగించవచ్చని రైల్వే అధికారులు చెప్తున్నారు.



## జామున్ లో పుష్కలమైన పోషకాలు..


# డయాబెటిక్ రోగులకు ఔషధం..!

వర్షాకాలంలో రుచికి, ఆరోగ్యానికి రెండింటికీ మేలు చేసే కొన్ని విషయాలు ఉన్నాయి. వీటిలో ఒకటి జామున్, దీనిని ఇండియన్ బ్లాక్‌బెర్రీ లేదా బ్లాక్ ప్లం అంటారు. ఈ పండును వర్షాకాలంలో తప్పనిసరిగా తినాలి. చాలా మంది దాని పుల్లని, ఆస్ట్రిజెంట్ లేదా చప్పగా ఉండే రుచిని ఇష్టపడరు. కానీ ఈ బెర్రీలు తీపిగా కూడా ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిక్ పేషెంట్లు బ్లాక్బెర్రీస్ తప్పనిసరిగా తినాలి. బ్లాక్బెర్రీస్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాము. జామూన్‌లో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. జామున్ ఇనుము, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు గొప్ప మూలం. కావున , బ్లాక్‌బెర్రీస్ తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. జామున్‌లో ఫ్లేవనాయిడ్‌లు, ఆంథోసైనిన్‌లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అంతేకాదు గుండె జబ్బులు , మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. జామున్‌లో జంబోలన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల డయాబెటిక్ పేషెంట్లకు ఇది చాలా మేలు చేస్తుందని చెబుతారు నిపుణులు. బ్లాక్బెర్రీస్ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్ సెన్సిటివిటీని నిర్వహించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా, జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు కూడా ప్రతిరోజూ బ్లాక్బెర్రీస్ తినాలి. ఇవి ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌లను పెంచి మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. జామూన్ లోని ఆస్ట్రింజెంట్ రుచి చిగుళ్ళలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. అలాగే చిగుళ్ళ వాపును తగ్గిస్తుంది. నోటిపూత, నోటి దుర్వాసన వంటి సమస్యలలో కూడా జామున్ చాలా మేలు చేస్తుంది. వర్షాల సమయంలో చర్మం పొడిబారడం, మొటిమలు వంటి సమస్య ఉన్నవారు బెర్రీలు తినాలి. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే చర్మ బ్యాక్టీరియాను తొలగిస్తుంది.



# డయాబెటిస్ ఉందా? రైస్ తినాలా వద్దా?

దయాబెటిస్ ఉంటే అన్నానికి కాస్త దూరంగా ఉండాలి అంటారు నిపుణులు. తెలుగు ప్రజలకు అన్నం తినడం అంటేనే ఇష్టం. అలాంటిది పూర్తిగా అన్నం మానేయమంటే మానేస్తారా? మరి అన్నం విషయంలో వైద్యులు ఏమంటున్నారో తెలుసా? డయాబెటిస్ ఉన్నవారు పూర్తిగా అన్నం తినడం మానేయాల్సిన అవసరం లేదంటున్నారు. డైలీ డైట్‌లో అన్నాన్ని చేర్చుకోవచ్చుని.. కానీ క్రమ పద్ధతిలో తినాలి అంటున్నారు డైటీషియన్ లు. కేవలం రోజుకు ఒకసారి 30-40 గ్రాముల బియ్యం తీసుకోవాలి అని.. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ లో ఉంటుంది అంటున్నారు. ఇందులో అంటే 30-40 గ్రాముల బియ్యంలో 150 నుంచి 170 కేలరీలు ఉంటాయట. ఇలా తినడం వల్ల బరువు పెరగరని, శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది అంటున్నారు నిపుణులు. బియ్యంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుంది. కాబట్టి, షుగర్ స్పైక్‌ను నియంత్రించడానికి, బియ్యంతో తగినంత ప్రోటీన్ ఫైబర్ తినాలని సూచిస్తున్నారు. అంటే కూరగాయలు, చేపలు, చికెన్, సలాడ్ వంటివి తీసుకోవడం ముఖ్యం. మధ్యాహ్నం లేదా జిమ్, వ్యాయామం చేసిన తర్వాత అన్నం తినాలి అని సూచిస్తున్నారు నిపుణులు. ఈ సమయంలో అన్నం తినడం వల్ల ఆ తర్వాత పనుల మీద తిరుగుతూ నడుస్తూ ఉంటారు కాబట్టి సమస్య ఉండదు. దీనివల్ల బరువు పెరగరు. బరువు కూడా అదుపులో ఉంటుంది.



## ఆర్ఎస్ బ్రదర్స్‌లో ప్రత్యేక పండుగ ఆఫర్లు

R.S. Brothers


రిటైల్ షాపింగ్‌లో తనదైన ముద్ర వేసుకున్న ఆర్ఎస్ బ్రదర్స్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని 'దసరా బ్లాక్‌బస్టర్ స్పాట్ గిఫ్ట్' పేరుతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలు అందిస్తున్నది. టైల్ షాపింగ్‌లో తనదైన ముద్ర వేసుకున్న ఆర్ఎస్ బ్రదర్స్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని 'దసరా బ్లాక్‌బస్టర్ స్పాట్ గిఫ్ట్' పేరుతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలు అందిస్తున్నది.కొద్ది రోజులు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద రూ.4,495 విలువైన స్వర్ణ పట్టుచీరను కొనుగోలు చేసిన వారికి రూ.45 లకే మరో చీరను కానుకగా అందిస్తున్నది. అలాగే రూ.4,995 విలువైన పట్టు చీరను కొన్నవారికి మిక్సీగ్రైండర్‌ను ఉచితంగా ఆఫర్ చేస్తున్నది

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్‌లో సెలబ్రేషన్స్

SOUTH INDIA shopping mall

పెండ్లిళ్ల సీజన్, దసరా పర్వదిన వేడుకలను దృష్టిలో పెట్టుకొని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. సూపర్ ధమాకా ఆఫర్స్, స్పాట్ గిఫ్ట్‌లో భాగంగా రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్నది. పెండ్లిళ్ల సీజన్, దసరా పర్వదిన వేడుకలను దృష్టిలో పెట్టుకొని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. సూపర్ ధమాకా ఆఫర్స్, స్పాట్ గిఫ్ట్‌లో భాగంగా రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్నది.దీంతోపాటు రూ.4,335 విలువ చేసే కామాక్షి పట్టుచీరను కొనుగోలు చేసిన వారికి మరో చీరను కేవలం రూ.45కే అందిస్తున్న సంస్థ..రూ.4,995 విలువ చేసే పట్టుచీరతో పాటు మిక్సీగ్రైండర్‌ను కానుకగా అందిస్తున్నది. వీటితోపాటు మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, లీడింగ్ బ్రాండ్స్‌పై స్పెషల్ కాంబో ఆఫర్లను కొనుగోలుదారులకు అందిస్తున్నది

## పావుశాతం వడ్డీరేట్లను తగ్గించిన ఫెడ్ రిజర్వ్




అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఎట్టకేలకు వడ్డీరేట్లను తగ్గించింది. 9 నెలల తర్వాత అంచనాలకు తగ్గట్టుగానే బుధవారం కీలక వడ్డీరేటుకు పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. ఈ ఏడాదిలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. న్యూయార్క్, సెప్టెంబర్ 17 : అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఎట్టకేలకు వడ్డీరేట్లను తగ్గించింది. 9 నెలల తర్వాత అంచనాలకు తగ్గట్టుగానే బుధవారం కీలక వడ్డీరేటుకు పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. ఈ ఏడాదిలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, తాజా నిర్ణయంతో ప్రస్తుతం వడ్డీరేట్ల శ్రేణి 4-4.25 శాతంగా ఉన్నది.ఇక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నిసార్లు వడ్డీరేట్లను తగ్గించాలని సూచించినా ద్రవ్యోల్బణం, ప్రతీకార సుంకాల నేపథ్యంలో ఫెడ్ మాత్రం పట్టించుకోలేదు. అయితే ఈసారి మెజారిటీ సభ్యులు తగ్గింపునకే ఓటేశారు. ఇదిలావుంటే ఈ ఏడాది మరో రెండుసార్లు వడ్డీరేట్లను ఫెడ్ తగ్గించే వీలుందన్న అంచనాలున్నాయి.

## వ్యవసాయేతర కమోడిటీ డెరివేటివ్‌ల్లోకి.. బ్యాంకులు, బీమా సంస్థల పెట్టుబడులను అనుమతించే దిశగా సెబీ




క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. నాన్-క్యాష్, నాన్-అగ్రికల్చర్ కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లలో బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నది. వక్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. నాన్-క్యాష్, నాన్-అగ్రికల్చర్ కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లలో బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని చూస్తున్నట్టు బుధవారం సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. కాగా, నాన్-క్యాష్ సెటిల్డ్, నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టుల్లో ట్రేడింగ్‌కు ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీవో)ను అనుమతించాలన్న ప్రతిపాదననూ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ఎంసీఎక్స్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన చెప్పారు.ఆర్థిక వ్యవస్థలో కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లు కీలకపాత్ర పోషిస్తాయన్న పాండే.. ప్రపంచ స్థాయిలో ధరలను అనుసరించే స్థాయి నుంచి ఆ ధరలను నిర్ణయించే స్థాయికి భారత్ ఎదగాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్‌కల్లా కాంప్లియెన్స్ రిపోర్టుల కోసం కామన్ రిపోర్టింగ్ మెకానిజంలో కమోడిటీ-స్పెసిఫిక్ బ్రోకర్లనూ సమ్మిళితం చేయనున్నట్టు పాండే ఈ సందర్భంగా తెలియజేశారు

# గోరంతకు కొండంత దీరాలు.. కాంగ్రెస్ తెచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లే!

**రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని సర్కారు గొప్పలు**

**రాష్ట్రంలో గత 20 నెలల్లో 2,900 పరిశ్రమలకే అనుమతి మూడింటా రెండొంతులు సూక్ష్మ పరిశ్రమలే**

**కార్యరూపం దాల్చని ఎంవోయూలు**

**సగానికి కొత్త పరిశ్రమల స్థాపన**



రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కుంటుబడింది. గతంతో పోల్చుకుంటే సగానికి పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో టీజీ ఐపాస్ ద్వారా కేవలం 2,900 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. వాటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లు మాత్రమే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్తున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు కేవలం కాగితాల (ఎంవోయూల)కే పరిమితమయ్యాయి. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కుంటుబడింది. గతంతో పోల్చుకుంటే సగానికి పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో టీజీ ఐపాస్ ద్వారా కేవలం 2,900 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. వాటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లు మాత్రమే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్తున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులుకవలం కాగితాల (ఎంవోయూల)కే పరిమితమయ్యాయి. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానంలో సులభంగా అనుమతులు జారీ చేసేందుకు 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం (టీజీ ఐపాస్) పేరుతో సరికొత్త చట్టాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఆన్‌లైన్‌లో ఒకే దరఖాస్తుతో నిర్ణీత లుమంజూరు కావడమే ఈ విధానం ప్రత్యేకత. విప్లవాత్మకమైన ఈ విధానం అమల్లోకివచ్చాక రాష్ట్రంలో ఒక్కసారిగా పెట్టుబడులుఊపందుకు న్నాయి. 2014-15నుంచిఇప్పటివ రకుమొత్తం 28,078పరిశ్రమలకుఅనుమతు లుమ ంజూరయ్యాయి.వాటి ద్వారా రూ.3.03 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు, 19 లక్షల పైచిలుకు ఉద్యోగావకాశాలు వచ్చాయి. బీఆర్ఎస్ హయాంలో 2014-15 నుంచి 2023-24 వరకు ఏటా సగటున 2,800 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయి. 2021-22లో రికార్డు స్థాయిలో ఏకంగా 4 వేల పరిశ్రమలకు అనుమతులివ్వడం విశేషం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ అనుమతుల సంఖ్య సగానికి పడిపోయింది. 2024-25లో కేవలం 2,050 పరిశ్రమలకు, 2025-26లో ఇప్పటివరకు 915 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. కాంగ్రెస్ హయాంలో వచ్చిన 2,900 పరిశ్రమల్లో సూక్ష్మ పరిశ్రమలే 1,900లకుపైగా ఉన్నాయి. గత 20 నెలల్లో దావోస్, జపాన్, అమెరికా పర్యటనల సందర్భంగా దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టు ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్తున్నప్పటికీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. దీన్నిబట్టి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.బీఆర్ఎస్ హయాంలో పెట్టుబడుల వెల్లువబీఆర్ఎస్ హయాంలో టీజీ ఐపాస్‌ను ప్రవేశపెట్టాక తొలి రెండేండ్లు మినహా ప్రతి సంవత్సరం 2,700కుపైగా అనుమతులు మంజూరయ్యాయి. 2019-20 నుంచి 2022-23 వరకు ఏటా 3 వేలకుపైగా పరిశ్రమలకు అనుమతులిచ్చారు. 2021-22లో రికార్డు స్థాయిలో ఏకంగా 4 వేలకుపైగా పరిశ్రమలకు అనుమతులు జారీ అయ్యాయి. ముఖ్యంగా కొవిడ్ సంక్షోభ సమయంలోనూ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఆగలేదు. అలా ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన మొత్తం రూ.3.03 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.18,600 కోట్లు మినహా మిగిలినవన్నీ బీఆర్ఎస్ హయాంలో వచ్చినవే. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం శరవేగంగా పరుగులు పెట్టిందనడానికి ఇదే నిదర్శనం.

# హమ్మయ్యా..! దిగివస్తున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో ధరలు ఇలా..!



ఇటీవల బంగారం ధరలు కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకు సరికొత్త గరిష్టాలను చేరాయి. తాజాగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం ప్రకటనకు ముందు బంగారం ధరలు ఆల్‌టైమ్ హై నుంచి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకు సరికొత్త గరిష్టాలను చేరాయి. తాజాగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం ప్రకటనకు ముందు బంగారం ధరలు ఆల్‌టైమ్ హై నుంచి పతనమయ్యాయి. బుధవారం ఢిల్లీలో ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.1300 తగ్గి.. తులం ధర రూ.1,13,800కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1300 తగ్గి తులం ధర రూ.1,13,300కి తగ్గింది.అమెరికా సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ ఎంపీసీ సమావేశమైంది. సమావేశం ఫెడ్ పాలసీ నిర్ణయం ప్రకటించే ముందు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడక ముందు రిస్క్ తీసుకునేందుకు పెట్టుబడిదారులు వెనుకాడినట్లుగా మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో స్పష్టమైన రోడ్‌మ్యాప్ లేకుండా ఏదైనా తటస్థ వైఖరితో బులియన్ మార్కెట్‌లో కొంతశాతం పాయింట్లు తగ్గుదలకు దారి తీసే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే తగ్గాయి.బుధవారం వెండి రూ.1,670 తగ్గి.. కిలోకు రూ.1,31,200కి పడిపోయింది. గత సెషన్‌లో రూ.570 పెరిగి కిలోకు రూ.1,32,870 చేరి సరికొత్త రికార్డు గరిష్టాన్ని తాగిన విషయం తెలిసిందే. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పడిపోయాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ ప్రకటనకు ముందు పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించారని మార్కెట్ వర్గాలు తెలిపాయి. స్పాట్ గోల్డ్ ఔన్సుకు దాదాపు 1 శాతం తగ్గి 3,664.82 డాలర్లకు చేరుకుంది. వెండి కూడా బుధవారం దాదాపు మూడు శాతం తగ్గి ఔన్సుకు 41.38కి డాలర్లకు చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,11,710 ఉండగా , 22 క్యారెట్ల పసిడి రూ.1,02,400 పలుకుతున్నది. కిలో వెండి రూ.1.42లక్షల వద్ద ట్రేడవుతున్నది.

# ట్రంప్ టారిఫ్స్ ఎఫెక్ట్.. అమెరికాకు భారీగా తగ్గుతున్న భారత ఎగుమతులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత ఎగుమతుల పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువుల ధరలు అక్కడ భారీగా పెరిగిపోయాయి. : అమెరికా అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత ఎగుమతుల పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువుల ధరలు అక్కడ భారీగా పెరిగిపోయాయి. దాంతో అమెరికా మార్కెట్‌లో పోటీని తట్టుకోలేని స్థితి నెలకొంది. ఈ విషయాన్ని 'గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ సంస్థ వెల్లడించింది.గతనెలలో అమెరికాకు ఎగుమతులు 16.3 శాతం తగ్గి 6.7 బిలియన్ డాలర్లకు చేరాయి. టారిఫ్‌లు 50 శాతానికి పెరగడంతో ఒక్కసారిగా ఎగుమతుల్లో తగ్గుదల కనిపించింది. గత మూడు నెలల నుంచి ఎగుమతుల్లో వరుసగా తగ్గుదల కనిపిస్తోంది. జూలైలో ఈ తరుగుదల 3.6 శాతంగా నమోదైంది. జూన్‌లో 5.7 శాతానికి తగ్గింది. అమెరికాకు భారత ఎగుమతులు చివరిసారిగా మే నెలలో పెరిగాయి. అప్పుడు 4.8 శాతం వృద్ధి చెంది 8.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.అంతకుముందు నెల అంటే ఏప్రిల్‌లో 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. టారిఫ్‌లలో భారీగా పెరుగుదల ఎగుమతుల్లో తరుగుదలకు కారణమైందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గత మూడు నెలల ట్రెండ్‌ను బట్టి చూస్తుంటే సెప్టెంబర్ నెలలో ఎగుమతుల పతనం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. పూర్తిస్థాయిలో టారిఫ్‌ల దెబ్బ తీవ్రత ఈ నెలలోనే తెలుస్తుందని అన్నారు. ఏప్రిల్ 4 వరకుఅమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాలోభారతసరుకులు ఎల ాంటి ఇబ్బంది లేకుండా ఎగుమతి అయ్యాయి.ఆ తర్వాత ట్రంప్ అన్ని దేశాలకు10శాతంపన్నులు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇది కూడా వ్యాపార సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో మే నెలలో కూడా ఎగుమతులు పెరిగాయి. కానీ ఆ తర్వాత నుంచి పలు దేశాలను లక్ష్యంగా చేసుకొని టారిఫ్‌లు విధించడం ప్రతికూల ప్రభావం చూపింది. ముఖ్యంగా ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చిన సుంకాలు భారత ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ నెలలో తొలుత 25 శాతం ఆ తర్వాత మరో 25 శాతం పన్నులు భారత్‌పై పడ్డాయి. అయితే భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఫోన్‌లు, ఔషధాలకు మాత్రం మినహాయింపు లభిస్తోంది.అయినా ఈ స్థాయి తరుగుదల నమోదైందంటే మిగిలిన ఉత్పత్తులు అనుకున్న దానికంటే తీవ్రంగా ప్రభావితం అవుతున్నట్టే లెక్క. లేబర్ ఆధారిత పరిశ్రమలైన దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, లెదర్, రొయ్యలు, కార్పెట్‌ల లాంటివి ఒత్తిడికి గురికానున్నాయి. వీటిల్లో 30-60 శాతం మధ్య ఎగుమతులు అమెరికాకే వెళ్తాయి. 2026 ఆర్థిక సంవత్సరం మొత్తం ఈ టారిఫ్‌లు కొనసాగితే 30-35 బిలియన్ డాలర్ల మేరకు అమెరికాతో వ్యాపారాన్ని భారత్ నష్టపోతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు

# అమెరికన్ డాలర్ బలహీనం



భారీగా లాభపడింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటం కూడా రూపాయికి కలిసొచ్చింది. దాంతో రూపాయి మారకం విలువ గత రెండు వారాల్లో తొలిసారి 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఇవాళ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 0.23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.క్రితం రోజు ట్రేడింగ్‌లో రూపాయి 0.7 పైసలు లాభపడి 88.ఖ09 వద్ద ముగిసింది. ఈ రోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. కాగా రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థికవ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టిచూస్తే ఆ దేశం మాంద్యం ముంగిట ఉందని జాండీ చెప్పారు.దాంతో సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.కాగా విశ్లేషకుల అంచనా ప్రకారం.. రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి బలపడితే.. 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా.. బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.



# రూ.100 కోట్ల క్లబ్బులో చేరిన మిరాయ్

హను-మాన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ 'మిరాయ్' మూవీతో మరో బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. తేజ ప్రధాన పాత్రలో నటించిన మిరామ్ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. రితికా నాయక్ హీరోయిన్‌గా యాక్ట్ చేయగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్‌నిర్మించిన ఈ మూవీకి హరి గౌర సంగీతం అందించాడు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. మిరాయ్ రూ.100 కోట్లు కొల్లగొట్టిందంటూ పోస్టర్ రిలీజ్ చేసింది. టికెట్ రేట్లు పెంచకుండానే మిరాయ్ ఈ రేంజ్‌లో వసూళ్లు రాబట్టడం విశేషం! గొప్ప మనసుతో సినిమాకు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు మనోజ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇది మంచి సినిమా సాధించిన విజయం అని అభివర్ణించాడు.



# హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీకి బాలీవుడ్ బంపర్ ఆఫర్.. రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.



# ఊహించని సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ'. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో కనిపించనుండగా..పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన ప్రియాంక మోహన్ ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది."పవన్ కళ్యాణ్ గారు చాలా కష్టపడతారు. ఆయన ఒక రోజు ముందుగానే ఆ సన్నివేశానికి సిద్ధమై, దర్శకుడు, నటులను కలిసి, దానిని మరింత మెరుగుపరిచేందుకు చర్చిస్తారు. పలు సన్నివేశాలను మరింత అందంగా తీర్చిదిద్దారు. నేను 'సువ్వి సువ్వి' పాటలో మాత్రమే ఉన్నాను. సినిమాలో నాకు వేరే పాటలు లేవు. ఎందుకంటే 'ఓజీ' మొత్తం యాక్షన్ సీన్స్‌తో నిండి ఉంది. నేను ఈ సినిమా చూడలేదు. నాకు మొదటి రోజే పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో చూడటం ఇష్టం. ఎవరో అన్నారు, సంధ్యా థియేటర్‌లో బాగుంటుందని వీలైతే ఈ స్క్రీన్‌లో మూవీ చూడాలని అనుకుంటున్నాను. అలాగే నాకు ఇమ్రాన్ హష్మీ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. ఆ సర్ప్రైజ్ సెప్టెంబర్ 25న థియేటర్లలో చూడండి. చివరగా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.. గత కొద్ది కాలంగా కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోల్స్ చేపిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో నెగెటివిటీని ప్రచారం చేస్తున్నారు.

# 'ఈగల్-2' ఉందంటున్న నిర్మాత



ఒక ఫ్లాప్ సినిమాకు ఎవ్వరైనా సీక్వెల్ తీయాలని అనుకుంటారా? రెండు భాగాలుగా తీయాలనుకున్న సినిమాకు కొంత షూటింగ్ చేసి ఉంటే ఆలోచిస్తారేమో కానీ.. అలా కాని పక్షంలో అయితే మాత్రం సీక్వెల్ చర్చే ఉండదు. కానీ పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ మాత్రం తన బేనర్లో వచ్చిన ఒక ఫ్లాప్ చిత్రానికి సీక్వెల్ చేయాలనుకుంటున్నారు. ఆ చిత్రమే.. ఈగల్. రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ చిత్రం గత ఏడాది ఫిబ్రవరిలో భారీ అంచనాల మధ్య రిలీజై నిరాశపరిచింది.ప్రోమోలు చూసి ఏదో ఊహించుకున్న ప్రేక్షకులకు ఈ సినిమా పెద్ద షాకే ఇచ్చింది. వీకెండ్లో కూడా సరిగా నిలబడలేకపోయిన ఈ చిత్రం.. తర్వాత పూర్తిగా చల్లబడిపోయింది. ఐతే సినిమా సరిగా ఆడకపోయి ఉండొచ్చు కానీ.. కంటెంట్ పరంగా ఇది తీసి పడేసే సినిమా కాదని అంటున్నారు విశ్వప్రసాద్. ఈగల్-2 తీయడంపై సీరియస్‌గానే ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక్ ఈ సినిమాను బాగానే తీసినా.. పొజిషనింగ్ సరిగా లేదని.. స్క్రీన్ ప్లేలో కొంచెం మార్పులు ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈగల్ క్లైమాక్స్ వన్ ఆఫ్ ద బెస్ట్ అని.. ఆ విషయంలో రెండో మాట లేదని ఆయనన్నారు. అందుకే సీక్వెల్ తీయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. థియేటర్లలో ఈ సినిమా ఉన్నంతలో బాగానే ఆడిందని.. అమ్మిన రేట్లతో పోలిస్తే నాలుగైదు కోట్ల నష్టమే వచ్చిందని ఆయన చెప్పారు.

# 'ప్రేమకు నమస్కారం' అంటున్న షణ్ముఖ్ జస్వంత్..




యూఇన్‌ఫ్లూయెన్సర్‌గా యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టించిన వారు ఇప్పుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తూ.. సక్సెస్ అందుకుంటున్నారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో మరో ఇన్‌ఫ్లూయెన్సర్ జాయిన్ అయ్యాడు. యూబ్యూడ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ కొత్త మూవీని ప్రకటించాడు. ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివాజీ, భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా ఫణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో.. సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ యూత్‌ను ఆకట్టుకుంటుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332